ప్రమాదం పిలుస్తోంది

జిల్లాలోని పలు ప్రధాన రహదారులు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. 1) తిరుపతి నుంచి తిరుచానూరుకు వెళ్లే మార్గంలో హైవే ఓవర్ బ్రిడ్జి వద్ద భారీ వాహనాల రాకపోకల కారణంగా మురుగునీటి కాలువ పైకప్పు ప్రమాదకరంగా పడిపోయి ఇనుప కడ్డీలు కన్పిస్తున్నాయి. నిత్యం ఈ మార్గంలో శ్రీవారి భక్తులు, స్థానికులు, వాకర్స్, విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు.

2) నాయుడుపేట - పూతలపట్టు మార్గంలో ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కలెక్టరేట్ సమీపంలో కల్వర్టు కడుతుండగా.. అక్కడ ఎలాంటి హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయలేదు. రాత్రిళ్లు అక్కడ ప్రమాదం పొంచి ఉన్న విషయం కూడా తెలియని పరిస్థితి. **- ఈనాడు, తిరుపతి**

కట్టలిస్తే కట్టబెడతాం

అక్రమార్కులకు సహకరిస్తున్న సబ్ రిజిస్ట్రార్లు, సిబ్బంది • ఒకే ఆస్తి ఇద్దరు, ముగ్గురికి రిజిస్ట్రేషన్

• తిరుపతి నగరం చెన్నాయగుంటలో 563.8 చదరపు గజాల స్థలం 2013 నుంచి చిచ్చిలి అరుణమ్మ పేరుతో ఉండగా ఈ ఏడాది భరత్‌రెడ్డి పేరుతో రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారు. విక్రయ దస్తావేజు వెనుక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు ఎండార్స్‌మెంట్‌లో ముద్రించిన ఫొటో, సంతకం అరుణమ్మది కాకపోయినా రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. సంబంధిత సబ్ రిజిస్ట్రార్, డాక్యుమెంట్ రైటర్‌తోపాటు మరికొందరిపై తిరుచానూరు పోలీసులు కేసు నమోదు చేశారు. 2024లో కూడా ఇదే తరహాలో జరిగిన డబుల్ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో గతవారం ఆరుగురు అరెస్టు అయ్యారు. ఇక్కడ కూడా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారుల ప్రమేయం ఉందని తేలింది.

• వైకాపా హయాంలో చిత్తూరు నగరంలో రూ.58 కోట్ల విలువైన ఎనిమిది స్థలాలను నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పని చేసే వ్యక్తులతోపాటు శ్రీధర్ గుప్తా అనే సబ్ రిజిస్ట్రార్‌ను అప్పట్లో అరెస్టు చేశారు. ఇందులో రెవెన్యూ అధికారులకూ హస్తం ఉండటంతో వారినీ జైలుకు పంపారు.

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: జిల్లాలోని కొందరు సబ్ రిజిస్ట్రార్లు, ఆ కార్యాలయ సిబ్బంది కాసుల వేటలో పడి ఒకే ఆస్తిని ఇద్దరు- ముగ్గురికి రిజిస్ట్రేషన్ చేసేందుకు అక్రమార్కులకు సహకరిస్తున్నారు. కోరినంత డబ్బులు ఇస్తే చాలు ఏ స్థలమైనా ఎవరికైనా కట్టబెడతామన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. దాంతో తమ ఆస్తులకు రక్షణ లేకుండా పోతోందన్న భయం ప్రజలను వెంటాడుతోంది. ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లినప్పుడు నిబంధనల ప్రకారమే రిజిస్ట్రేషన్ చేశామని సమాధానమిస్తున్నారు. లోతుగా విచారించినప్పుడు వీరి పాత్ర బయటపడుతున్నా పెద్దగా చర్యలు లేకుండా పోతున్నాయి. ఇంక్రిమెంట్లు, పెన్షన్ ప్రయోజనాల్లో నామమాత్రపు కోత పడుతుండటంతో మరోసారి ఇలాంటి తప్పిదాలకు పాల్పడుతున్నారు.

తిరుపతి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇటీవల సోదాలు చేసిన అనిశా అధికారులు

ఈసీలు కచ్చితంగా పరిశీలిస్తేనే

భూమిని కొనే వ్యక్తులు సైతం ఈవిషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. తప్పనిసరిగా క్షేత్రస్థాయికి వెళ్లి స్థానికులను విచారించాలి. ఈసీలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలి. లింక్ డాక్యుమెంట్లను చూసుకోవాలి. వ్యవసాయ భూమి అయితే వెబ్‌ల్యాండ్‌కు వెళ్లి వివరాలను నిర్ధారించుకోవాలి.

నకిలీ జీపీఏలు, ధ్రువపత్రాలు సృష్టించి

తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, చిత్తూరు నియోజకవర్గాల్లో ఆస్తుల విలువ రూ.కోట్లలో ఉంది. ఈనేపథ్యంలో కొన్ని ముఠాలు ఖరీదైన స్థలాలపై కన్నేస్తున్నాయి. కొన్నేళ్లుగా ఎలాంటి క్రయవిక్రయాలు జరగని భూములు, స్థలాల వివరాలు వీరు సేకరిస్తున్నారు.

అనంతరం సంబంధిత యజమాని ముఠాలోని వ్యక్తులకు జీపీఏ చేసినట్లు పేర్కొంటున్నారు. ఇందుకు సబ్ రిజిస్ట్రార్లు, సిబ్బంది సహకరిస్తున్నారు. ఇదేవిధంగా గతంలో స్థలం విక్రయించిన వ్యక్తి మరణిస్తే వారికి నకిలీ వారసులను సృష్టించి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. ఈ వ్యవహారంలో రెవెన్యూ అధికారులు కూడా సహకరిస్తున్నారు. సంతకాలు, ఫొటోలు, ఆధార్‌లోని వివరాలు సరిపోలకున్నా ఈ తంతు నడిపిస్తున్నారు. తిరుపతి జిల్లాలో తిరుచానూరు, రేణిగుంట, మంగళం, అవిలాల, తదితర ప్రాంతాల్లో ఇలాంటి ఉదంతాలు వెలుగు చూశాయి. చిత్తూరులో మిట్టూరు, కట్టమంచి, మంగసముద్రం, దుర్గానగర్ కాలనీల్లోనూ బయటపడ్డాయి. దీంతో తిరుపతి నగరం, చుట్టుపక్కల భూములు, స్థలాలు కొనాలంటేనే ఒకటికి పదిసార్లు ఆలోచించుకోవాల్సి వస్తోంది. ఇందుకు రూ.5 లక్షలు- రూ.10 లక్షలు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఉద్యోగం కావాలా.. ఉపాధి కార్యాలయం ఉందిగా!

చిత్తూరులో ఇటీవల జరిగిన జాబ్‌మేళాకు హాజరైన యువత

పుత్తూరు, న్యూస్‌టుడే: పదో తరగతి మొదలు ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, ఇంజినీరింగ్ తదితర కోర్సులు చదివి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారా.. సమాచారం తెలియక ఇబ్బంది పడుతున్నారా.. అయితే మీ కోసమే జిల్లా ఉపాధి కార్యాలయం, నేషనల్ కెరీర్ సర్వీసు సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నాయి.

నమోదు సులభం..

నిరుద్యోగులు జిల్లా ఉపాధి కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవడం సులభతరం చేశారు. విద్యార్హతల ధ్రువపత్రాలను ఆయా జిల్లాల కార్యాలయాలకు తీసుకువెళ్లాలి. nc.gov.in, nypunyam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయొచ్చు. ఈ ప్రక్రియ పూర్తయితే అభ్యర్థుల చరవాణులు, ఈ మెయిళ్లకు ఉద్యోగ మేళాల సమాచారం పంపిస్తారు. employment.ap.gov.in వెబ్‌సైట్‌లోనూ సమాచారం పొందుపరుస్తారు.

• తిరుపతి జిల్లాలో 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు 10,184 మంది నమోదు చేసుకున్నారు. ఇప్పటివరకు 34 ఉద్యోగ మేళాలు నిర్వహించారు. 467 కంపెనీలు పాల్గొన్నాయి. 5,158 మందికి ఉద్యోగాలు లభించాయి.

• చిత్తూరు జిల్లాలో 5034 మంది విద్యార్థులు పేర్లు నమోదు చేసుకున్నారు. 339 కంపెనీలు ఉద్యోగ మేళాలు నిర్వహించాయి. 3,070 మందికి ఉద్యోగాలు కల్పించారు.

తరచూ మేళాలు..

చదువు లేకపోయినా, పది, ఆపై కోర్సులు చదివిన వారు ఉపాధి కార్యాలయంలో పేర్లు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీల సమాచారం తెలియజేయడంతో పాటు ప్రైవేటు సంస్థలు ఉద్యోగ నియామకాలకు తరచూ జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారు.

ఎప్పటికప్పుడు సమాచారం..

నిరుద్యోగ యువతకు సిటిజన్ చార్టర్ ప్రకారం సేవలు అందిస్తాం. అభ్యర్థుల పేర్లు, నవీకరణ, అదనపు అర్హతల నమోదు ప్రక్రియ నిరంతరం జరుగుతుంది. నేషనల్ కెరీర్ సర్వీస్ పథకం ద్వారా వచ్చే సమాచారాన్ని నిరుద్యోగులకు అందిస్తున్నాం.

– పద్మజ, ఉపాధి అధికారిణి, ఉమ్మడి చిత్తూరు జిల్లా

వైకాపా నేతకు అసైన్డ్ భూముల బదిలీ.. ఆర్ఐపై చర్యలు

కేవీబీపురం, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో ఓ వెలుగు వెలిగిన చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన నేత కుటుంబ సభ్యుల పేర్లపై సత్యవేడు నియోజకవర్గంలో అసైన్డ్ భూముల యాజమాన్య హక్కులు బదిలీ చేశారు. తుడా నిధులతో ఆ భూములను అభివృద్ధి చేశారు. ఈ వ్యవహారంలో గతంలో మండలంలో ఆర్ఐగా పని చేసిన పునీతారాణి ప్రమేయం ఉన్నట్లు తేలడంతో ఉన్నతాధికారులు ఏడు ఇంక్రిమెంట్లు నిలిపివేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని సిద్ధమనాయుడుకండ్రిగ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 80, 79-5లో అసైన్డ్ భూములను అక్రమంగా బదిలీపై జిల్లా జేసీ విచారణ చేపట్టారు. విచారణలో వాస్తవాలు నిగ్గుతేలడంతో ఆర్ఐ పునీతారాణి నుంచి వివరణ తీసుకున్న అనంతరం ఉన్నతాధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఈ సంఘటనలో అప్పటి తహసీల్దార్ ప్రకాష్‌బాబు ప్రమేయం ఉంది. అప్పటి ఆర్ఐ పునీతరాణి శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయంలో ప్రస్తుతం డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్నారు.

కోడి.. కుతకుత

ఎల్‌నినో ప్రభావంతో పగటి ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటోంది. మనుషులతో పాటు పశుపక్షాదులు అల్లాడిపోతున్నాయి. ఉదయం 10 గంటల సమయంలో చిత్తూరు నుంచి విజయవాడ వైపు కోళ్లతో వెళ్తున్న వాహనం తిరుపతి జిల్లా రేణిగుంట మండలం ఎగువ మల్లవరం వద్ద భానుడి భగభగల నుంచి ఉపశమనం కల్పిస్తూ నీళ్లతో ఇలా కోళ్లను తడిపారు. సకాలంలో వర్షాలు కురవకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది.

- ఈనాడు, తిరుపతి, న్యూస్‌టుడే, రేణిగుంట

విమాన సర్వీసుల సమయాల్లో మార్పు

రేణిగుంట, న్యూస్‌టుడే: వివిధ ప్రాంతాల నుంచి తిరుపతి జిల్లా రేణిగుంటకు రాకపోకలు సాగించే పలు విమాన సర్వీసుల సమయాలను ఆ సంస్థలు మార్పు చేశాయి. మధ్యాహ్నం గం.2.40లకు దిల్లీ నుంచి హైదరాబాదు మీదుగా రేణిగుంటకు చేరుకుని మధ్యాహ్నం గం.3.20లకు తిరిగి బయలుదేరే ఎయిర్ ఇండియా విమానం ఇకపై సాయంత్రం గం.5లకు ఇక్కడికి చేరుకుని సాయంత్రం గం.5.55లకు బయలు దేరనుంది. మధ్యాహ్నం గం.1.50లకు ఇక్కడి నుంచి శివమొగ్గకు వెళ్లే స్టార్ ఎయిర్ విమాన సర్వీసు ఇకపై మధ్యాహ్నం గం.12.50లకు బయలు దేరుతుంది. సెప్టెంబర్‌లో మరి కొన్ని విమాన సర్వీసుల సమయాలను మార్చనున్నట్లు తెలిసింది.

స్వర్ణరథ విహారి.. శరణు శరణు

సంకటహర చతుర్థి పురస్కరించుకొని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారు ఉభయదేవేరులైన సిద్ధిబుద్ధి సమేతుడై స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాడవీధుల్లో విహరిస్తూ సోమవారం రాత్రి భక్తులను మంత్రముగ్ధులను చేశారు. ఉత్సవమూర్తులకు ఆస్థానమండపం వేదిక వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గణేశ నామస్మరణ నడుమ ఊరేగించారు. **- న్యూస్‌టుడే, కాణిపాకం**

అడ్డదారుల్లో దర్శనాలు

గాడి తప్పిన టైమ్ స్లాట్ నిబంధనలు

ఈనాడు డిజిటల్, తిరుపతి: తిరుమల శ్రీవారి దర్శనాల్లో పారదర్శకత లోపిస్తోంది. భక్తుల రద్దీని నియంత్రించేందుకు, గంటల తరబడి నిరీక్షణను తప్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానాలు(తితిదే) టైమ్ స్లాట్ విధానాన్ని తీసుకొచ్చినా.. క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదు. ముఖ్యంగా విజిలెన్స్, పోలీసు వ్యవస్థల వైఫల్యం, కొందరు కిందిస్థాయి సిబ్బంది ధనదాహంతో తిరుమలలో దళారీ వ్యవస్థ పేట్రేగిపోతోంది.

సమయపాలన గాలికి..

టైమ్ స్లాట్ విధానం ప్రకారం భక్తులు తమకు కేటాయించిన సమయానికే క్యూలైన్లలోకి వెళ్లాలి. కానీ పరిస్థితి భిన్నంగా ఉంది. ప్రధాన తనిఖీ కేంద్రాలైన ప్రత్యేక ప్రవేశ దర్శనం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద తితిదేకు ఎలాంటి సంబంధం లేని కొందరు వ్యక్తులు, ఉద్యోగుల్లో కిందిస్థాయి సిబ్బంది దళారులుగా మారి అక్రమాలకు పాల్పడుతున్నారు. రూ.500 నుంచి రూ.1000 వరకు వసూలు చేసి భక్తులను నేరుగా లోపలికి పంపిస్తున్నారు. రేపటి దర్శనం టోకెన్ ఉన్నవారు సైతం ఈరోజే దర్శన లైన్లలోకి పంపుతున్నారు..



ప్రశ్నిస్తే బెదిరింపులు

భద్రత కల్పించాల్సిన విజిలెన్స్, పోలీసు అధికారుల తీరు తీవ్ర విమర్శలపాలవుతోంది. కొందరు పోలీసులు ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులను, టికెట్లు లేని వారిని సైతం తీసుకొచ్చి నేరుగా రన్నింగ్ క్యూలైన్లలో వదిలేస్తుండటం వివాదాస్పదంగా మారింది. ఎవరైనా నిజాయతీ గల సిబ్బంది ఈ అక్రమాలను ప్రశ్నిస్తే.. వారిపై తప్పుడు కేసులు పెడతామని, బదిలీలు చేయిస్తామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

సిబ్బందే దళారులుగా..

తనిఖీలు లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని మధ్యవర్తులు, దళారులు, కింది స్థాయి సిబ్బంది వేల రూపాయలు అక్రమంగా ఆర్జిస్తున్నారనే ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. గతంలో వైకుంఠంలో పనిచేస్తూ రోజుకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు అక్రమంగా సంపాదిస్తూ పట్టుబడిన ఒక రెగ్యులర్ ఉద్యోగిని ఇటీవల తితిదే సస్పెండ్ చేయడం ఈ దందా తీవ్రతకు అద్దం పడుతోంది.

12 శాతం వ్యత్యాసం..

రోజువారీ దర్శనాల్లో నమోదవుతున్న డేటాబేస్ గణాంకాలను పరిశీలిస్తే దాదాపు కనిష్ఠంగా 12 శాతం మేర వ్యత్యాసం కనిపిస్తోంది. అంటే రోజుకు లక్ష మంది భక్తులు దర్శనం చేసుకుంటే అందులో సుమారు 12,000 మంది సమయపాలన లేకుండా, దొడ్డిదారిన లేదా ముందస్తు స్లాట్లలో ప్రవేశిస్తున్న వారే. ఈ అక్రమ ప్రవేశాల వల్ల సామాన్య భక్తులపై కనీసం 3 నుంచి 5 గంటల అదనపు నిరీక్షణ భారం పడుతోంది. తిరుమలలో పారిశుద్ధ్యం, అన్నదానం, ట్రాఫిక్ తదితర మౌలిక సదుపాయాల పైనా తీవ్ర ఒత్తిడి, ఆర్థిక భారం పడుతున్నాయి. వేలిముద్రలు, ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నిషన్) యంత్రాలను పూర్తిస్థాయిలో అనుసంధానించకపోవడంతో ఒక భక్తుడు ఎన్నిసార్లు వస్తున్నారో గుర్తించలేని పరిస్థితి నెలకొంది.

మొదట్లోనే కట్టడి చేయాలి

గత వైకుంఠ ఏకాదశి సమయంలో టైమ్ స్లాట్ విధానాన్ని తితిదే పకడ్బందీగా అమలు చేసి విజయవంతమైంది. అదే విధానాన్ని ఇప్పుడు సాధారణ రోజుల్లో ఎందుకు కొనసాగించడం లేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఐసీసీసీ లాంటి కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ఉన్నప్పటికీ దాని సామర్థ్యాన్ని అధికారులు వాడుకోవడం లేదనే విమర్శలున్నాయి. క్యూలైన్ల ప్రవేశ ద్వారం వద్ద మొదటి తనిఖీ కేంద్రంలోనే టైం స్లాట్‌ను నిశితంగా పరిశీలించాలి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, విజిలెన్స్ విభాగం మేల్కొని టైమ్ స్లాట్‌ను కఠినంగా అమలు చేస్తే తప్ప సామాన్య భక్తుల కష్టాలు తీరవు.

శ్రీవారి దర్శనానికి 10 గంటలు

తిరుమల: శ్రీవారి సర్వదర్శనానికి భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్-1, నారాయణగిరి షెడ్లలో వేచిఉన్నారు. వీరికి 10 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో దర్శనం లభిస్తోంది. ఆదివారం 81,687 మంది భక్తులు దర్శించుకున్నారు.

రైతేరాజు 6

104FM Tirupati

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

8008555167, 9154991499

ఖాళీ జాగా.. వేద్దాం పాగా

టిడ్కో గృహ సముదాయానికి సమీపంలో ఆక్రమణలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కైలాసగిరులను ఆనుకుని ప్రభుత్వ స్థలాలపై అక్రమార్కులు కన్నేశారు. తొట్టంబేడు మండల పరిధిలోని శివనాథపురం సమీపంలో ఇటీవల పురపాలక సంఘం తరఫున ఎన్టీఆర్ నగర్ వద్ద టిడ్కో గృహ సముదాయాల్లో కొన్ని బ్లాకులను అందుబాటులోకి తీసుకొచ్చారు. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలను సిద్ధం చేశారు. ప్రభుత్వం ఇక్కడ 6,140 గృహాలు కడుతుండగా.. 4,240 వివిధ దశల్లో ఉన్నాయి. 1,680 ఇళ్లు పూర్తి కాగా.. ఇటీవల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అంటే ఒక ఊరే ఇక్కడ వెలిసింది. దీంతో రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో స్థలాలకు డిమాండ్ పెరుగుతుందనే అంచనాతో కొంతమంది ఖాళీ జాగాలను కబ్జా చేస్తున్నారు.

కబ్జాకు సిద్ధం చేసి..

శివనాథపురం నుంచి టిడ్కో గృహ సముదాయం వరకు రోడ్డు నిర్మాణం జరిగింది. ఇదే అదనుగా సమీపంలోని ప్రభుత్వ స్థలాలను చదును చేసి ఎంచక్కా విక్రయించేందుకు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటివరకు రాజీవ్‌నగర్‌లో ఖాళీ స్థలాలే లక్ష్యంగా ఆక్రమణలు సాగిస్తూ వచ్చారు. అధికారులు ప్రభుత్వ భూములకు సంబంధించి పకడ్బందీగా జాబితా సిద్ధం చేయడంతో ప్రస్తుతం ఆక్రమణలు ఆగిపోయాయి. దీంతో రూటు మార్చి టిడ్కో సముదాయం వైపు మళ్లారు. ప్రధానంగా రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా స్థలాలను చదును చేయడం, రాత్రికి రాత్రి పునాదులు వేసి అమ్మేస్తున్నారు. ఓ వైపు కేవీబీపురం రహదారి నుంచి, మరో వైపున గిరిప్రదక్షిణ మార్గం నుంచి స్థలాల్లోకి వెళ్లే అవకాశం ఉండటంతో ఇక్కడి స్థలాలను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు ఇక్కడ కూడా కళ్లెం వేయాల్సిన అవసరం ఉంది.

శివనాథపురం, టిడ్కో గృహసముదాయం సమీపంలో రాళ్లను తొలగించి కుప్పగా వేసిన అక్రమార్కులు

శ్రీ పోతుగుంట గోవిందప్ప నాయుడు గారికి

90వ జన్మదిన శుభాకాంక్షలు

కుటుంబ సభ్యులు మరియు బంధు మిత్రులు

+91 99080 01879

(c) eenadu

పూల రైతులకు సిరులు

పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరు, మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి నియోజకవర్గాల్లో పూల తోటలతో రైతులు లాభాలు గడిస్తున్నారు. పుంగనూరు నియోజకవర్గంలో కొన్నేళ్లుగా సాగు చేస్తున్నారు. బంతి, చామంతి, కనకాంబరం, లిల్లీ, రోజా, మల్లెల సాగువైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. చామంతి, బంతి పూలను ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసేవారు కనకాంబరం, లిల్లీ పూల తోటలు తక్కువ విస్తీర్ణంలోనే సాగు చేస్తున్నారు. ప్రస్తుతం పండుగల రోజులు కావడంతో పూల ధరలకు రెక్కలొచ్చాయి. గత నెలతో పోల్చుకుంటే ప్రస్తుతం ధరలు ఆశాజనకంగా ఉన్నాయి.

పెరిగిన ధరలు: వర్షాలు కురవక పోవడంతో పొరుగు రాష్ట్రాల్లో చామంతి, బంతిపూల తోటలు దెబ్బతిన్నాయి. దీనికి తోడు పండగ రోజుల్లో ధరలు ఆశాజనకంగా ఉంటాయని రైతులు ఊహించిన విధంగానే ఈ ఏడాది ధరలు పెరిగాయి. వినియోగానికి తగ్గట్టు దిగుబడులు ఉండకపోవడంతో ధరలు అమాంతం పెరిగాయి.

తోటల దగ్గరకే వ్యాపారులు: పూల ధరలు పెరుగుతున్నందున వ్యాపారులు తోటల దగ్గరకే వెళ్లి తోటపైనే కొనుగోలు చేస్తున్నారు. రైతులు సైతం లాభం కళ్లకు కనబడుతుండడంతో విక్రయిస్తున్నారు. మరికొందరు రైతులు కూలీలు, ఇంటి మనుషులను ఉపయోగించుకుని కోసి మార్కెట్‌కు తరలిస్తుండడంతో మరింత అధికంగా లాభాలు పొందుతున్నారు.

[illegible]హెక్టార్ల లక్ష్యం: ఈ ఏడాది జిల్లాలో 600 హెక్టార్లలో పూల తోటల సాగు లక్ష్యం కాగా 580 ఎకరాల్లో సాగయ్యాయి. మల్లెంగేమ్స్, సాగు ఖర్చులు పెరగడం, వర్షాలు లేక పోగా అన్ని వర్గాల వారికి రాయితీ వర్తించక పోవడంతో రైతులు మొగ్గు చూపడం లేదు. దీంతో బంతి, చామంతి, సన్నమల్లెలు, రోజా, లిల్లీ, మల్లెలు, కనకాంబరం సాగు చేశారు.

జిల్లాలో పూలతోటల సాగు.. దిగుబడులు, ధరల వివరాలు..

పూల రకం	సాగు (ఎకరాల్లో)	దిగుబడులు (టన్నుల్లో)	ధర (కిలో)
బంతి	195	2700	55
రోజాపూలు	46	220	300
కనకాంబరం	9	10	1500
చామంతి	241	2650	200
లిల్లీ	102	510	300

ప్రశ్న జవాబు

రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రశ్న: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కొత్త రైతు యాప్ పేరేమిటి? దాని ఉపయోగాలు తెలపండి? - **సుధాకర్‌నాయుడు, రైతు, డీపీకండ్రిగ,రేణిగుంట మండలం**

జవాబు: ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్ ప్రవేశపెట్టారు ఉంది. ఇందులో పొలం విస్తీర్ణం, సర్వే నెంబరు సమాచారం, వర్షం, వాతావరణ అప్‌డేట్లు, నేల ఫర్టిలిటీ నివేదిక, ముందస్తు చీడపీడలు, పంట సాగు, రాయితీ పథకాల వివరాలు, మార్కెట్ ధరల సూచనలు వ్యవసాయ శాఖ వారు రైతులకు నేరుగా తెలియ చేస్తారు.

- **సునీల్‌కుమార్, ఏవో**

సమీకృతం.. జీవాలకు శ్రేయస్కరం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వర్షా కాలం నేపథ్యంలో జీవాల పెంపకందారులు గొర్రెలు, మేకలకు సమీకృత ఆహారాన్ని అందుబాటులో ఉంచడం ఎంతో శ్రేయస్కరం. వర్షాల సమయంలో మేతకు వెళ్లేందుకు వీలుండని పరిస్థితి. అలాంటి సమయాల్లో పోషకాల సమీకృత ఆహారాన్ని దాణాగా వేయడంవల్ల పోషక శక్తిని పెంచుకోగలవు. దీన్ని పెంపకం దారులు స్వయంగా తయారు చేసుకోవచ్చు. మొక్కజొన్న, గోధుమ తవుడు, మినప, కంది, పెసర పొట్టు, వేరుసెనగ చెక్క, లవణ మిశ్రమం తగిన మోతాదులో సిద్ధం చేసుకుని తద్వారా పోషకాలు కల్గిన ఆహారాన్ని సిద్ధం చేసుకోవచ్చు. వీటి వాడకం ద్వారా కలిగే ప్రయోజనాలు అపారమనే చెప్పాలి.

❖ జీవాలకు నిర్దేశిత మోతాదు ప్రకారం సమీకృత ఆహార పదార్థాలు సరైన పాళ్లల్లో అందుతాయి. ❖ మేత వృథా అయ్యే అవకాశం ఉండదు. ❖ తేలిగ్గా జీర్ణం చేసుకునే వీలుండటంతో అజీర్ణ సమస్యలు తలెత్తవు. ❖ దాణా ఖర్చు 15 నుంచి 20 శాతం మేర తగ్గే అవకాశం ఉంటుంది ❖ జీవాల్లో ఆశించిన విధంగా ఎదుగుదల ఉంటుంది. ❖ అనారోగ్య సమస్యలను తట్టుకునే శక్తి పెంపొందుతుంది ❖ ఎలాంటి రసాయనాలు కలిసే అవకాశం లేక పోవడంతో జీవాలు మరింత ఎదుగుదలతో వృద్ధి చెందగలవు.

- **డాక్టర్ గోవిందభాస్కర్, సహాయ సంచాలకులు, పశు సంవర్ధక శాఖ, శ్రీకాళహస్తి**

కాలి బాటలు.. అధిక దిగుబడులు

పుత్తూరు, న్యూస్‌టుడే: రైతులు వరి సాగులో మెలకువలు పాటిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని పుత్తూరు వ్యవసాయాధికారి కోదండయ్య తెలిపారు. అదనపు ఖర్చు అని భావించకుండా పంటలో కాలిబాటలు ఏర్పాటు చేసుకుంటే లాభాలు పొందవచ్చు. ఖరీఫ్ సాగులో కాలిబాటలు వేయడానికి ఎకరానికి సుమారు రూ.300 నుంచి రూ.500 వరకు వ్యయమవుతుందన్నారు. వీటి పక్కనున్న దుబ్బులు మూడు, నాలుగు పిలకలు అధికంగా వేయడంతో పాటు ఎకరానికి మూడు నుంచి నాలుగు బస్తాల వరకు దిగుబడి పెరుగుతుందన్నారు.

రైతేరాజు

✤ ప్రతి రెండు మీటర్లకు ఒక అడుగు వెడల్పున గట్ల పక్క నుంచి ఒక అడుగు ఖాళీ ఉండేలా వరి నాట్లు వేసి కాలిబాటలు వేయాలి. మొదళ్లకు గాలి, వెలుతురు బాగా తగిలి చీడపీడలు త్వరగా ఆశించకుండా ఉంటాయి. బాటలకు ఇరువైపులా ఉన్న వరి కుదుర్లను అధికంగా దుబ్బులు కడతాయి. నిత్యం రైతులు బాటల వెంబడి నడుస్తూ పంటలో తెగుళ్లు గుర్తించడానికి, కలుపు మొక్కలు ఏరివేయడానికి వీలవుతుంది. ఎరువులు సక్రమంగా చల్లుకోవచ్చు. పంటలో తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలంటే అవసరముంటే ముందుగా తెగులు సోకిన చోట మందులు పిచికారీ చేసి తర్వాత మిగిలిన చోట చేయొచ్చు. బాటల వెంబడి ఎలుకల నివారణకు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

తిరుమలకు బ్రహ్మోత్సవ శోభ

శ్రీవారి ఆలయం (పాతచిత్రం)

తిరుమల, న్యూస్‌టుడే: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి ఏడాది పొడవునా నిర్వహించే ఉత్సవాల్లో బ్రహ్మోత్సవాలు అత్యంత ప్రధానమైనవి. అధికమాసం కారణంగా ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు భక్తులను అలరించనున్నాయి. చాంద్రమానం ప్రకారం ప్రతి మూడోఏట అధికమాసం వస్తుంది. ఇలా వచ్చిన సందర్భాల్లో కన్యామాసం (భాద్రపదం)లో వార్షిక బ్రహ్మోత్సవాలు, దసరా నవరాత్రుల్లో (ఆశ్వయుజం)లో నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ రెండు బ్రహ్మోత్సవాలకు పెద్దతేడా లేదుగానీ, నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, ధ్వజావరోహణం ఉండవు. ఈ ఏడాది అధికమాసం ఉన్న కారణంగా సెప్టెంబరు 15 నుంచి 23వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల (వార్షిక) బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఉదయం వాహన సేవ 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి వాహన సేవ 7 నుంచి 9 గంటల వరకు జరుగుతుంది. గరుడ వాహనసేవ సాయంత్రం 6.30 నుంచి 12 గంటల వరకు జరుగుతుంది.

అంకురార్పణం

వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకురార్పణం లేదా బీజవాపనం అత్యంత ముఖ్యమైంది. కార్యక్రమం ఈనెల 14వ తేదీన రాత్రి 7 నుంచి 8 గంటల మధ్య నిర్వహిస్తారు. ఏదైనా ఉత్సవం నిర్వహించే ముందు అది విజయవంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్థించేందుకు దీనిని నిర్వహిస్తారు. శ్రీస్వామివారి సేనాధిపతి యైన శ్రీవిష్వక్సేనులవారు ఆలయానికి నైరుతి మూలలో ఉన్న వసంత మండపానికి ఊరేగింపుగా వెళతారు. అక్కడ భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి మన్నులో 9 రకాల ధాన్యాలను నాటుతారు. అంకురాలను ఆరోపింపజేసే ఈ కార్యక్రమం కాబట్టి ఇది అంకురార్పణ అయింది.

ధ్వజారోహణం

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణంతో ప్రారంభమవుతాయి. ఈనెల 15వ తేదీ సాయంత్రం 6.21 నుంచి 6.35 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామి సమక్షంలో వేదగానాల మధ్య మంగళవాయిద్యాలు మోగుతుండగా అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేస్తారు. కార్యక్రమం ద్వారా సకల దేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. అనంతరం వాహనసేవలు వైభవంగా ప్రారంభమవుతాయి.

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఉగాది, ఆణివార ఆస్థానం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం కోయిళ్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. కార్యక్రమం ఈనెల 8వ తేదీ ఉదయం 6 నుంచి 11 గంటల వరకు జరుగుతుంది. ఈ సందర్భంగా ఆలయంలోని ఆనంద నిలయం మొదలుకొని బంగారు వాకిలి వరకు, ఉప ఆలయాలు, ప్రసాదాల పోటు, ఆలయ ప్రాంగణంలోని గోడలు, పైకప్పుతోపాటు పూజాసామగ్రిని శుద్ధి చేస్తారు.

పురాణ నేపథ్యంలో ఇలా..

శ్రీనివాసుడు వేంకటాద్రిపై వెలసిన తొలినాళ్లలోనే బ్రహ్మదేవున్ని పిలిచి లోకకల్యాణం కోసం తనకు ఉత్సవాలు నిర్వహించాలని ఆజ్ఞాపించారనేది పురాణ కథనం. ఆ ప్రకారమే శ్రీవేంకటేశ్వరుడు ఆనంద నిలయం మధ్యలో ఆవిర్భవించిన కన్యామాసం (ఆశ్వయుజం)లోని శ్రవణా నక్షత్రం నాటికి పూర్తయ్యేలా బ్రహ్మదేవుడు తొమ్మిది రోజులపాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. అందుకే ఇవి 'బ్రహ్మోత్సవాలు'గా ప్రసిద్ధిచెంది అప్పటి నుంచి నిరాటంకంగా కొనసాగుతున్నాయి.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వీసీ రాణీసదాశివమూర్తి, స్వామి సుకృతానంద, మేధానంద పూరి తదితరులు

సంస్కృతం భారతీయ సంస్కృతికి జీవనాడి

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో వారంరోజులుగా జరుగుతున్న 'సంస్కృతోత్సవం 2026' వేడుకలు సోమవారం ముగిశాయి. చివరిరోజు ముఖ్యఅతిథిగా హాజరైన రామకృష్ణ మిషన్ తిరుపతి కార్యదర్శి స్వామి సుకృతానంద మాట్లాడుతూ, సంస్కృతం అత్యంత ప్రాచీనమైన, ఉన్నతమైన శాస్త్రీయ భాష అని కొనియాడారు. ఆధునిక విజ్ఞానమైన అణు సిద్ధాంతం మొదలు ఎన్నో విషయాలు అందులో ఉన్నాయని తెలిపారు. భారతీయులందరూ తప్పనిసరిగా సంస్కృత భాషను అధ్యయనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రుషికేశ్ కైలాస ఆశ్రమానికి చెందిన మేధానంద పూరి, వీసీ ఆచార్య రాణీ సదాశివమూర్తి మాట్లాడారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రిజిస్ట్రార్ బలభద్ర ఉపాధ్యాయ, కో-ఆర్డినేటర్ డా.గిరిజా ప్రసాద్, అదనపు కో-ఆర్డినేటర్ డా.కె.వి.నరసింహశాస్త్రి పాల్గొన్నారు.

3న వంద ఆపరేటర్ పోస్టుల భర్తీకి ముఖాముఖి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: 'కౌశలం' కార్యక్రమం ద్వారా నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా యాక్సెలెంట్ ఫార్మాసైన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వంద ఆపరేటర్ పోస్టుల భర్తీకి సెప్టెంబరు 3న ముఖాముఖి నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. ఐటీఐ, ఎలక్ట్రికల్ డిప్లొమా లేదా ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. అభ్యర్థులు కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.

పీజీఆర్ఎస్‌కు 255 వినతులు

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు మొత్తం 255 అర్జీలు రాగా అత్యధికంగా రెవెన్యూశాఖకు సంబంధించి 144 వచ్చినట్లు అధికారులు తెలిపారు.

సెప్టెంబరులో విశేష పర్వదినాలు

తిరుమల: తిరుమలలో సెప్టెంబర్‌లో విశేష పర్వదినాలు జరగనున్నాయి. ఇందులో సెప్టెంబర్ 4న శ్రీవారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం, 5న శ్రీవారి సన్నిధిలో శిక్యోత్సవం, 13న బలరామ జయంతి, వరాహ జయంతి, 14న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ, 15న శ్రీవారి బ్రహ్మోత్సవాల ప్రారంభం, 24న శ్రీవారి భాగ్ సవారి, 25న అనంతపద్మనాభ వ్రతం, చక్రస్నానం జరగనుంది.

ప్రయోగ వీక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: శ్రీహరికోట నుంచి ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 ప్రయోగానికి సన్నాహాలు ముమ్మరం చేసింది. ఈ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు లాంచ్ వ్యూ గ్యాలరీ రిజిస్ట్రేషన్లు సోమవారం సాయంత్రం గం.6 నుంచి ప్రారంభమయ్యాయి. ఈ ప్రయోగాన్ని సెప్టెంబర్ 4న తెల్లవారు జామున గం.2.55లకు నిర్వహించేందుకు షెడ్యూల్ చేశారు.

తితిదే డిగ్రీ కళాశాలలకు నూతన ప్రిన్సిపాళ్ల నియామకం

తిరుపతి (తితిదే, మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: తితిదే డిగ్రీ కళాశాలలకు నూతన ప్రిన్సిపాళ్లను నియమిస్తూ దేవస్థానం ఉన్నతాధికార యంత్రాంగం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్పీడబ్ల్యూ మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్న భువనేశ్వరిని, ఇక్కడే డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న నారాయణమ్మను ఎస్‌జీఎస్ కళాశాల ప్రిన్సిపల్‌గా నియమించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వేణుగోపాలరెడ్డి సోమవారం ఉద్యోగ విరమణ చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా పూర్తి అదనపు బాధ్యతలతో చరిత్ర అధ్యాపకుడు డా.జి.కిషన్‌ను నియమించారు. ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ జి.సత్యనారాయణపై అక్కడ విధులు నిర్వహించే ఓ అధ్యాపకురాలు లైంగిక వేధింపుల ఆరోపణలు చేయడంతో ఆయన్ను అక్కడి నుంచి బదిలీ చేసి ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో లెక్చరర్‌గా నియమించారు. అనంతరం నూతన ప్రిన్సిపాళ్లు బాధ్యతలు స్వీకరించారు.

LIC HFL
LIC HOUSING FINANCE LTD
with you, for your dream home

ఎల్‌ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

1వ అంతస్తు, PMR ప్లాజా, వివి మహల్ రోడ్, తిరుపతి-517501.
ఫోన్స్ : 0877-2223923 / 2224379 / 2227950

స్వాధీనతా ప్రకటన SARFA & ESI Act 2002 (అనుబంధం-IV) రూల్ 8(1) క్రింద స్థిరాస్తి కొరకు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 సెక్షన్ 13(12) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 3 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, తిరుపతి ఏరియా ఆఫీస్ యొక్క అధీకృత అధికారి నోటీసులో పేర్కొన్న బకాయిసొమ్ము నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొన్న ఋణగ్రహీతలను వారిని దిగువ పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసు జారీచేసినారు.

వ.నెం.1: ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీమతి ఎ.నీరజ రెడ్డి, W/o. వినోద్ కుమార్ రెడ్డి (అప్లికెంట్ / ఋణగ్రహీత), నివాసం: డి.నెం.8-182, న్యూ బాలాజీ కాలనీ, యమ్ఆర్ పల్లి, తిరుపతి-517501. లోన్ నెం: 711300006834. డిమాండ్ నోటీసు తేది: 05.06.2023. సూచనప్రాయ స్వాధీనత తేదీ: 27.08.2026. బకాయి సొమ్ము: రూ.2,87,53,506/- (అక్షరాల రెండు కోట్ల ఎనభై ఏడు లక్షల యాభై మూడు వేల ఐదు వందల ఆరు రూపాయలు మాత్రమే) మరియు మొత్తం బకాయి వసూలు అయ్యేవరకు జమకూడు భవిష్య వడ్డీ, ఆకస్మిక ఖర్చులు & వ్యయాలు మొ॥. స్థిరాస్తి యొక్క షెడ్యూలు / వివరములు: ఆంధ్రప్రదేశ్-517501, తిరుపతి, ఎయిర్ బైపాస్ రోడ్ బ్రాంచ్, ఐసిఐసిఐ బ్యాంక్ సమీపంలో, న్యూ బాలాజీ కాలనీ నివాస ప్రాంతం, శ్రీ తిరుపతి బాలాజీ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ లేఅవుట్, వార్డు నెం.23, సర్వే నెం.268/1a మరియు 252 లోని ప్లాట్ నెం.153, డోర్ నెం.23-8-36/6a వద్ద ఉన్న ఆస్తికి సంబంధించిన యావదాస్తి. సరిహద్దులు మరియు ఇతర వివరాలు: మొత్తం విస్తీర్ణము: 3804.7 చ.అ. లేదా 422.75 చ.గ. మరియు 14199.40 చ.అ.లలో నిర్మించబడిన 5 అంతస్తుల ఆర్.సి.సి భవన నిర్మాణము. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.154, పడమర: రోడ్డు, ఉత్తరం: సొసైటీ సరిహద్దు, దక్షిణం: ప్లాట్ నెం. 155 మరియు 156.

వ.నెం.2: ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీమతి ఎ.నీరజ రెడ్డి, W/o. వినోద్ కుమార్ రెడ్డి (అప్లికెంట్ / ఋణగ్రహీత), నివాసం: డి.నెం.23-2-164/4 యన్‌వి, రెవెన్యూ వార్డు నెం.23, టి.టి.డి.ప్లాట్స్, తిరుపతి, చిత్తూరు (జిల్లా). లోన్ నెం: 711300006995. డిమాండ్ నోటీసు తేది: 12.05.2023. సూచనప్రాయ స్వాధీనత తేదీ: 27.08.2026. బకాయి సొమ్ము: రూ.8,29,24,604.00 (అక్షరాల ఎనిమిది కోట్ల ఇరవై తొమ్మిది లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల నాలుగు రూపాయలు మాత్రమే) మరియు మొత్తం బకాయి వసూలు అయ్యేవరకు జమకూడు భవిష్య వడ్డీ, ఆకస్మిక ఖర్చులు & వ్యయాలు మొ॥. స్థిరాస్తి యొక్క షెడ్యూలు / వివరములు: ఆస్తి షెడ్యూలు: షెడ్యూలు-I: (టైటిల్ డీడ్స్ యొక్క వివరణ). 1) రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 1139/2009, తేది.25-03-2009 ద్వారా శ్రీమతి ఎ.నీరజా రెడ్డి, భర్త: ఎ.వినోద్‌కుమార్ రెడ్డికి అనుకూలంగా ఎ.ప్రవీణ్, తండ్రి: చంద్రశేఖర్‌రెడ్డి చేత అమలు చేయబడింది. 2) రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 5818/2005, తేది.20-08-2005 ద్వారా శ్రీమతి ఎ.నీరజా రెడ్డి, భర్త: ఎ.వినోద్‌కుమార్ రెడ్డికి అనుకూలంగా శ్రీమతి యమ్.లక్ష్మీకాంతమ్మ, భర్త: యమ్.మునిసి చేత అమలు చేయబడింది.
షెడ్యూలు-II: (ఆస్తుల వివరములు): చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిష్ట్రేషన్ జిల్లా, తిరుపతి సబ్ జిల్లా, తిరుపతి అర్బన్ మండలం నెం.29, తిరుపతి గ్రామ ఖాతాలు, సర్వే నెం.248/1 మరియు 248/2, ఇప్పుడు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్, 23వ వార్డు, ముత్యాలరెడ్డిపల్లి, సమీప పాత డి.నెం. 2-164 మరియు సమీప న్యూ డోర్ నెం.23-2-164, టి.టి.డి. ప్లాట్స్ ఏరియాలో నూతనంగా నిర్మించిన ఆర్.సి.సి. డూప్లెక్స్ భవనము (తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డోర్ నెంబరు జారీ చేయలేదు)నకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: 33 అ॥ వెడల్పుగల రోడ్డు; పడమర: శ్రీనివాసులు రెడ్డి అమ్మిన స్థలము, నారాయణ రెడ్డి మరియు బి.బింది ప్రియాకు చెందిన స్థలము; ఉత్తరం: యస్.భాస్కరరెడ్డికి చెందిన ఆస్తి; దక్షిణం: నవీన్ బాబు యొక్క స్థలము. ఈ హద్దుల మధ్యలో: 1వ కొలతలు: తూర్పు నుండి పడమర ఉత్తరదిశలో 76 అ॥ లేదా 23.180 మీ॥, తూర్పు నుండి పడమర దక్షిణదిశలో 74 అ॥ లేదా 22.570 మీ॥, ఉత్తరం నుండి దక్షిణం తూర్పుదిశలో 92 అ॥ లేదా 28.060 మీ॥, ఉత్తరం నుండి దక్షిణం పడమరదిశలో 86.00 అ॥ లేదా 26.230 మీ॥ మొత్తము 6675 చ॥అ॥ లేదా 741.66 చ॥గ॥ స్థలము మొత్తము మరియు 2వ కొలతలు: తూర్పు నుండి పడమర ఉత్తరదిశలో 74 అ॥ లేదా 22.570 మీ॥, తూర్పు నుండి పడమర దక్షిణదిశలో 74 అ॥ లేదా 22.570 మీ॥, ఉత్తరం నుండి దక్షిణం తూర్పుదిశలో 40 అ॥ లేదా 12.200 మీ॥, ఉత్తరం నుండి దక్షిణం పడమరదిశలో 36-3" అ॥ లేదా 11.056 మీ॥ - మొత్తము 2824.50 చ॥అ॥ లేదా 313.83 చ॥గ॥ స్థలము మొత్తము. మొత్తము 1వ & 2వ అయిటమ్స్ కలిపి 9499.50 చ॥అ॥ లేదా 1055.50 చ॥గ॥ విస్తీర్ణముగల మొత్తము స్థలము. 1) 4169.5 చ॥అ॥ విస్తీర్ణములోని ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ భవనము; 2) 4169.5 చ॥అ॥ విస్తీర్ణములోని ఆర్‌సిసి ఫస్ట్ ఫ్లోర్ భవనము; 3) 4169.5 చ॥అ॥ విస్తీర్ణములోని ఆర్‌సిసి సెకండ్ ఫ్లోర్ భవనము ఆర్.సి.సి. డూప్లెక్స్ మోడల్ ఇల్లు అన్ని డోర్స్, డోర్ ఫ్రేమ్స్, కిటికీలు, మెట్లు, టాప్ సీలింగ్, ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్ వైరింగ్ మరియు ఫిట్టింగ్స్, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్.

వ.నెం.3) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీమతి ఎ.నీరజ రెడ్డి, W/o. వినోద్ కుమార్ రెడ్డి (అప్లికెంట్ / ఋణగ్రహీత), నివాసం: డి.నెం.23-2-164/4 యన్‌వి, రెవెన్యూ వార్డు నెం.23, టి.టి.డి.ప్లాట్స్, తిరుపతి, చిత్తూరు (జిల్లా). లోన్ నెం: 711300008228. డిమాండ్ నోటీసు తేది: 12.05.2023. సూచనప్రాయ స్వాధీనత తేదీ: 27.08.2026. బకాయి సొమ్ము: రూ.12,19,31,856.00 (అక్షరాల పన్నెండు కోట్ల పంతొమ్మిది లక్షల ముప్పై ఒక్క వేల ఎనిమిది వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు మొత్తం బకాయి వసూలు అయ్యేవరకు జమకూడు భవిష్య వడ్డీ, ఆకస్మిక ఖర్చులు & వ్యయాలు మొ॥. స్థిరాస్తి యొక్క షెడ్యూలు / వివరములు: ఆస్తి షెడ్యూలు: షెడ్యూలు-I: (టైటిల్ డీడ్స్ యొక్క వివరణ).
1) రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 4138/2001; 2) రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 7426/2003; 3) రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 7427/2003; 4) రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 7428/2003; 5) రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 4823/2009; 6) రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 5013/2009.
షెడ్యూలు-II: (ఆస్తుల వివరములు): ఐటమ్ నెం.1: చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిష్ట్రేషన్ జిల్లా, తిరుపతి సబ్ జిల్లా, తిరుపతి అర్బన్ మండలం నెం.29, తిరుపతి గ్రామ ఖాతాలు, సర్వే నెం.250/2, ఇప్పుడు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్, 23వ వార్డు, న్యూ బాలాజీ కాలనీ ఏరియా, ముత్యాలరెడ్డిపల్లి మరియు డోర్ నెం.23-6-48/ఎ (అసెస్‌మెంట్ నెం.1012050365) నందు ఆర్.సి.సి.భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: పోలీస్ క్వార్టర్స్; పడమర: 80 అ॥ వెడల్పుగల రోడ్డు; ఉత్తరం: 20 అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: యస్.నెం.249 లోని స్థలము & టి.టి.డి.ప్లాట్స్. ఈ హద్దుల మధ్యలో: తూర్పు నుండి పడమర ఉత్తరదిశలో 194 అ॥, తూర్పు నుండి పడమర దక్షిణదిశలో 195.50 అ॥, ఉత్తరం నుండి దక్షిణం తూర్పుదిశలో 81.25 అ॥, ఉత్తరం నుండి దక్షిణం పడమరదిశలో 98.00 అ॥ గల డి.నెం.23-6-48/ఎ కలిగిన మొత్తము 17454.44 చ॥అ॥ లేదా 1939.38 చ॥గ॥ స్థలము మొత్తము మరియు 15,000 చ॥అ॥ ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్, 15,000 చ॥అ॥ ఆర్‌సిసి ఫస్ట్ ఫ్లోర్, 15,000 చ॥అ॥ ఆర్‌సిసి సెకండ్ ఫ్లోర్, 15,000 చ॥అ॥ ఆర్‌సిసి థర్డ్ ఫ్లోర్స్, 15,000 చ॥అ॥ ఆర్‌సిసి నాలుగవ ఫ్లోర్ ఆర్.సి.సి. భవనము.
ఐటమ్ నెం.2: (అడిషనల్ సెక్యూరిటీ) (విక్రయ దస్తావేజు నెం.3843/2009 ప్రకారము): చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిష్ట్రేషన్ జిల్లా, తిరుపతి సబ్ జిల్లా, తిరుపతి అర్బన్ మండలం నెం.29, తిరుపతి గ్రామ ఖాతాలు, టి.టి.డి. ప్లాట్స్ ఏరియా, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్, 23వ వార్డు, యమ్.ఆర్.పల్లి, టి.టి.డి. ప్లాట్స్, సర్వే నెం.270/2, 249/1, 249/3, 271/1A, 271/2, 284/1, 285/2, 285/4 మరియు 283 నందు ప్లాట్ నెం.99 కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: రోడ్డు; పడమర: 80 అ॥ వెడల్పుగల రోడ్డు; ఉత్తరం: జి.శివశంకరరెడ్డికి చెందిన ఆస్తి; దక్షిణం: ఎ.రెడ్డిరాణికి చెందిన ఆస్తి. ఈ హద్దుల మధ్యలో: తూర్పు నుండి పడమర ఉత్తరదిశలో 78 అ॥, తూర్పు నుండి పడమర దక్షిణదిశలో 60 అ॥, ఉత్తరం నుండి దక్షిణం తూర్పుదిశలో 40 అ॥, ఉత్తరం నుండి దక్షిణం పడమరదిశలో 46 అ॥ గల 2967 చ॥అ॥ లేదా 329.66 చ॥గ॥ స్థలము మొత్తం.

పైన పేర్కొనబడిన ఋణగ్రహీతలు బకాయిసొమ్ము చెల్లించడంలో విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్‌లిమిటెడ్‌కు తనఖాపుంచిన ఆస్తులను సూచనప్రాయ స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇచ్చి తెలియజేయడమైనది. సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా బకాయిసొమ్ము మరియు వడ్డీ మరియు ఖర్చులు మొ॥వి ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది: 27.08.2026, ప్రదేశం: తిరుపతి — సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

పక్కాగా సామూహిక నిమజ్జన ఏర్పాట్లు

వినాయక సాగర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ జయకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు, భాజపా నాయకుడు సామంచి శ్రీనివాస్

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: వినాయక చవితి వేడుకలు, సామూహిక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో పూర్తిచేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. వినాయక సాగర్‌లో నిమజ్జన ఏర్పాట్లను ఎస్పీ సుబ్బరాయుడు, కమిషనర్ జయకృష్ణ, తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, కమిటీ సభ్యులతో కలిసి సోమవారం పరిశీలించారు. విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కొలనులో తెలుగుగంగ నీటిని నింపాలని నిర్ణయించారు. విగ్రహాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిపేందుకు అవసరమైన భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. 14వ తేదీ నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్నందున వినాయక నిమజ్జనాన్ని మూడోరోజే పూర్తిచేసేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

పింఛన్ పంపిణీకి ఏర్పాట్లు

తిరుపతి (కలెక్టరేట్): ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. 2,60,545 మంది లబ్ధిదారులకు రూ.112.47 కోట్లు విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

భక్తుల ఆహారభద్రతలో బాధ్యతగా వ్యవహరించాలి

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలోని హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో భక్తులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని తయారుచేసి వారి ఆహార భద్రతపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి అన్నారు. బ్రహ్మోత్సవాలు రానున్న నేపథ్యంలో హోటళ్ల నిర్వాహకులతో స్థానిక ఆస్థాన మండపంలో సమావేశం నిర్వహించారు. హోటల్ పరిశుభ్రత, ఫుడ్ ప్రాసెసింగ్‌పై రెండేళ్లుగా యాజమాన్యాలకు, నిర్వాహకులకు అనేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఇకపై ప్రతినెలా కనీసం 10 నుంచి 15 శాంపిళ్లను అధునాతన ల్యాబ్‌లో పరీక్షిస్తామని చెప్పారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలకు అతీతంగా ఫలితాలు వస్తే రూ.5 లక్షల జరిమానా, కేటాయించిన దుకాణాన్ని చేయడం వంటి చర్యలు చేపడతామన్నారు. అంతకుముందు ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారి జగదీష్ తిరుమలలో హోటల్ నిర్వాహకులు పాటించాల్సిన నియమ నిబంధనలను వివరించారు. తితిదే ఎస్టేట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఆరోగ్యశాఖ డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, వీజీవో సురేంద్ర పాల్గొన్నారు.

ఉద్యోగిని సన్మానిస్తున్న ముద్దాడ రవిచంద్ర, జేఈవో గోపీనాథ్

వారి అనుభవాలు భవిష్యత్తుతరాలకు మార్గదర్శకాలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగుల అనుభవాలు సంస్థకు ఎంతో విలువైనవని, వారి సేవానుభవాలు భవిష్యత్తుతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర పేర్కొన్నారు. స్థానిక మహతి కళాక్షేత్రంలో సోమవారం 16 మంది సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జేఈవో ప్రభల గోపీనాథ్, డిప్యూటీ ఈవోలు గోవిందరాజన్, లోకనాథం, ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్ అత్యవసర విభాగం పరిశీలిస్తున్న డాక్టర్ జగదీష్

అత్యవసర వైద్యంలో ప్రతి నిమిషం విలువైనదే

తిరుపతి (వైద్యవిభాగం): తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలు, ప్రాణాపాయ స్థితిలో స్విమ్స్ అత్యవసర విభాగాన్ని ఆశ్రయించే ప్రతి రోగికి తొలి క్షణం నుంచి వేగవంతమైన వైద్యం అందాలని సంచాలకులు డా.గుడారు జగదీష్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం అత్యవసర విభాగం, ఆర్ఐసీయూ, అదనపు అత్యవసర విభాగాన్ని ఆయన తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది అందుబాటు, అత్యవసర విభాగం పనితీరు, రోగులకు అందుతున్న చికిత్స, మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాల సంసిద్ధతను పరిశీలించారు. రోగులు వచ్చిన సమయం, వైద్య పరీక్షలు, చికిత్స ప్రారంభమైన సమయం గురించి ఆరా తీశారు. కార్డియాక్ ఎమర్జెన్సీ, స్ట్రోక్, శ్వాసకోశ అత్యవసర పరిస్థితులు, తీవ్రమైన ఇన్‌ఫెక్షన్, పాలీట్రామా, విష ప్రయోగాలకు సంబంధించిన స్పెషాలిటీ విభాగాల మధ్య తక్షణ సమన్వయం ఉండాలని తెలిపారు. అత్యవసర వైద్యం ఏ ఒక్క విభాగానికో పరిమితమైన బాధ్యత కాదని గుర్తుచేశారు.

యువకుడి మృతి.. మరొకరి పరిస్థితి విషమం

చరణ్ కుమార్

చంద్రగిరి, న్యూస్‌టుడే: నాగాలమ్మ మలుపు సమీపంలోని వంతెన వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో యువకుడు మృతిచెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల సమాచారం మేరకు... అన్నమయ్య జిల్లా సదుం మండలంలోని చీకలచేను గ్రామానికి చెందిన పచ్చిపాల చరణ్‌కుమార్, చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలంలోని అయ్యప్పగారిపల్లికి చెందిన తోట కిరణ్‌కుమార్‌లు స్నేహితులు. ఆదివారం రాత్రి ద్విచక్రవాహనంపై వెళ్తున్న వీరిని ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొంది. తీవ్రగాయాలకు గురైన క్షతగాత్రులను వైద్యసేవల నిమిత్తం రుయాకు తరలించారు. చరణ్‌కుమార్ (20) మృతిచెందగా తీవ్రగాయాలకు గురైన కిరణ్‌కుమార్‌ను రేణిగుంటలోని అమర ఆసుపత్రికి తీసుకెళ్లారు. యువకుడి పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

40 మందికి ఉద్యోగోన్నతి

చిత్తూరు (మిట్టూరు), తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: ఏపీఎస్పీడీసీఎల్‌లో 40 మందికి ఉద్యోగోన్నతులు కల్పిస్తూ సంస్థ సీఎండీ లోతేటి శివశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో 28 మందికి, అకౌంట్స్ విభాగంలో 12 మందికి పదోన్నతులు వచ్చాయి. ఎస్ఈలుగా ఉన్న శ్రీనివాసబాబు, సుధాకర్ కుమార్‌లకు చీఫ్ జనరల్ మేనేజర్లుగా, ఈఈలుగా ఉన్న శ్రీధర్, భూపతి, శ్రీనివాసులురెడ్డి, జయకృష్ణారెడ్డి, సుధాకర్, శేషాద్రి, విజయరాజు, సురేష్‌బాబులకు ఎస్ఈలుగా అవకాశం కల్పించారు. కొందరు డీఈఈలకు, ఏఈఈలకు ఉద్యోగోన్నతి వచ్చింది.

దంపతులను వెంబడించి రూ.3.25 లక్షల చోరీ

బాధితులు వెంకటకృష్ణయ్య, రమణమ్మ దంపతులు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: బ్యాంకు నుంచి నగదు డ్రా చేసుకుని వెళ్తున్న దంపతులను వెంబడించి రూ.3.25 లక్షల నగదు చోరీ చేసిన ఘటన నాయుడుపేటలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై శివశంకర్ కథనం మేరకు.. చిట్టమూరు మండలం సవటపెళ్లకూరుకు చెందిన రైతు వెంకటకృష్ణయ్య, రమణమ్మ దంపతులు ధాన్యం నగదు ఖాతాలో వేయడంతో స్థానిక ఇండియన్ బ్యాంకులో నగదు తీసుకుని ద్విచక్ర వాహనంలో బయలు దేరారు. బ్యాంకు నుంచి గుర్తు తెలియని వ్యక్తులు వీరిని వెంబడించి కొంత దూరం వచ్చాక ద్విచక్ర వాహన చక్రానికి గాలిలేదని తెలిపారు. దీంతో వీరు స్థానిక రైల్వేస్టేషన్ ఎదుట ఆగి చెక్ చేయిస్తుండగా నగదు చోరీకి పాల్పడ్డారు. బాధితులు నగదు చోరీ విషయం తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై శివశంకర్, సిబ్బంది సీసీ ఫుటేజీ పరిశీలించి అక్కడ సంచరిస్తున్న కొందరి కోసం గాలిస్తున్నారు. అప్పులు తీర్చేందుకు నగదు తీసుకెళ్తుండగా చోరీ చోటు చేసుకున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

హైవేకి ఆనుకొని చంద్రగిరి దగ్గర మరియు IIT దగ్గర ఎర్రచందనం చెట్లతో ఫైనల్ అప్రూవ్ ప్లాట్లు కలవు డైరెక్ట్ ఓనర్, ఫోన్: 95027 74175,79959 92114.

JOBS

ఉద్యోగ అవకాశాలు కనీస అర్హత 10th ఆపై. Age:25-65Y జీ: 3,000-30,000+ ఇన్సెంటివ్స్, ఇన్సూరెన్స్, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. 95058 50438.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్‌-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

(c) eenadu

తిరుపతి
• తిరుపతి • చంద్రగిరి

పుష్పపల్లకిపై ధర్మనందనుల విహారం

చంద్రగిరి, న్యూస్‌టుడే: పంచమవేద మహాభారత మహోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి ద్రౌపదీ సమేత ధర్మనందనులు పుష్పపల్లకిపై చంద్రగిరి పట్టణ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. గత 18 రోజులుగా మహాభారత ఉత్సవాల్లో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భాగవతారిణి గీతావాణి హరికథాగానం, శ్రీవెంకటేశ్వర కళావాహిని మండలి ప్రవీణ్‌కుమార్ బృందం నాటకాలు ఆకట్టుకున్నాయి. టుడా చైర్మన్ దివాకర్‌రెడ్డి ఉభయదాతగా వ్యవహరించారు.

అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ గవర్నర్

ఆలయం ఎదుట ప్రతాప్ శుక్లా, ఆలయ అధికారులు

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి అమ్మవారిని సోమవారం తెలంగాణ గవర్నర్ ప్రతాప్ శుక్లా కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయం వద్ద డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, సూపరింటెండెంట్ సురేష్‌బాబు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

బ్రాస్‌లెట్ అందిస్తున్న దాత కుటుంబసభ్యులు

బంగారు కంకణం వితరణ

చంద్రగిరి, న్యూస్‌టుడే: శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామివారికి భక్తులు 16.260 గ్రాముల బరువుగల రూ.2,82,529 లక్షల విలువైన బంగారు బ్రాస్‌లెట్‌ను వితరణగా అందించారు. కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరుకు చెందిన పరమేశ్వరి, ఇతర కుటుంబ సభ్యులు సోమవారం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రత్యేకశ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మిని కలిసి బ్రాస్‌లెట్ అందించారు.

బీఎస్పీ మహిళా విభాగం నియామకం

తిరుపతి (గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: అఖిల భారత బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తిరుపతికి చెందిన వి.పూజాభారతి, యనముల రాజేశ్వరి నియమితులయ్యారు. పార్టీ అధిష్ఠానం మేరకు వారిని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు టి.సోమశేఖర్ ఆచార్య ఓ ప్రకటనలో తెలిపారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

చంద్రగిరి, న్యూస్‌టుడే: కొత్తపేట ద్వారకానగర్‌లోని శ్రీమిట్టగంగమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సోమవారం శ్రీసుబ్రహ్మణ్యంస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజలను సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: స్థానిక భీమేశ్వర ఆలయంలో పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు చేపట్టారు. ఆలయ పరిసరాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

అర్జీల్లో కనిపించిన ఆవేదనలెన్నో..!

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే : భూమి కోల్పోయి పరిహారం కోరుతున్న బాధితుడు.. పట్టాభూమిని ఆక్రమణదారుల నుంచి కాపాడాలంటూ వేడుకుంటున్న మహిళ.. మంచానికే పరిమితమైన బిడ్డ వైద్యం, కుటుంబ పోషణ భారంపై విలపిస్తున్న తల్లి.. సొంత గూడు కోసం ఎదురుచూస్తున్న ఇల్లాలు.. ఇలా ప్రజాసమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీల్లో పలువురి సమస్యలు, ఆవేదనలు ప్రతిధ్వనించాయి. అధికారులు స్పందించి తమ కష్టాలకు పరిష్కారం చూపాలని బాధితులు నివేదించారు.

ఓ గూడు కల్పించాలి

చిన్నతనంలోనే నా బిడ్డ సోనీకి ఫిట్స్ రావడంతో మెదడు ఎదుగుదల లేక మంచానికే పరిమితమైంది. భర్త ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. పాప వైద్యఖర్చులు, ఇంటి అద్దె కూడా చెల్లించలేని పరిస్థితి లేదు. బిడ్డకు పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలి. గత వైకాపా హయాంలో ఇంటి స్థలం పట్టా ఇచ్చారు. ఆ స్థలం ఎక్కడుందో చూపించలేదు. అధికారులు స్థలం చూపించి, ఉండేందుకు ఇల్లు మంజూరు చేయాలి. **- మీనా, సోనీ తల్లి, మంగళం**

ఆక్రమణదారుల నుంచి రక్షించండి

కంచనపుత్తూరు రెవెన్యూ పరిధిలో మా కుటుంబానికి చెందిన పట్టా భూమిని 40 ఏళ్లకు పైగా సాగు చేసుకుంటున్నాం. స్థానికులు కొంత భాగాన్ని శ్మశానవాటికగా మార్చి మృతదేహాలను దహనం చేస్తున్నారు. మిగిలిన భూమిని కూడా ఆక్రమించి మమ్మల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రెండేళ్లుగా రెవెన్యూ, పంచాయతీ అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమస్యకు పరిష్కారం లభించలేదు. కోర్టును ఆశ్రయించి ఇంజెక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నప్పటికీ ఆక్రమణలు కొనసాగుతున్నాయి. పోలీసులకు ఫిర్యాదు చేసినా సరైన స్పందన లేదు. ఇప్పటివరకు ముగ్గురు తహసీల్దార్లు మారినా సమస్య పరిష్కారం కాలేదు. క్షేత్రస్థాయిలో అధికారులు స్పందించి పట్టా భూమిని ఆక్రమణదారుల నుంచి రక్షించి న్యాయం చేయాలి.
- లక్ష్మి, వెస్ట్‌వడత్తూరు, బి.ఎన్.కండ్రిగ

బాధ్యులెవరు... చర్యలెప్పుడు?

ఎన్‌హెచ్-140 భూసేకరణ పరిహారం చెల్లింపుల్లో జరిగిన అక్రమాలకు బాధ్యులెవరో తేల్చి చర్యలు తీసుకోవాలి. లోకాయుక్త స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా అమలులో జాప్యం జరుగుతోంది. భూమికి సంబంధించిన పరిహారాన్ని అనామకులకు చెల్లించారు. ఈ వ్యవహారంలో అప్పటి ఉమ్మడి చిత్తూరు జాయింట్ కలెక్టర్, తహసీల్దార్, ఆర్ఐ, వీఆర్వోలు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించలేదు. లోకాయుక్త ఆదేశాల మేరకు బాధ్యులపై కేసులు నమోదుచేసి, అక్రమంగా చెల్లించిన నిధులను రికవరీ చేయాలి. 20 సార్లు అర్జీలు ఇచ్చినా ఫలితం లేకుండాపోయింది. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి. **- మార్కండేయులు నాయుడు, నడింపల్లి, తిరుపతి**

రేపటి నుంచి తపాలా బిళ్లల ప్రదర్శన

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తపాలాశాఖ తిరుపతి డివిజన్ ఆధ్వర్యంలో తిరుపెక్స్-2026 పేరుతో ఈ నెల 2, 3 తేదీల్లో జిల్లాస్థాయి తపాలా బిళ్లల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ మేజర్ సైదా తస్నీమ్ ఓ ప్రకటనలో తెలిపారు. తిరుపతిలోని గొల్లవానిగుంట ఆయిల్ మిల్ రోడ్‌లోని ఎస్.ఆర్.పంక్షన్ హాల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

బీటెక్ విద్యార్థులకు అవగాహన

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం 'ఓరియంటేషన్, ఇండక్షన్ ప్రోగ్రామ్ 2026'ను ఎస్వీయూలోని శ్రీనివాస ఆడిటోరియంలో సోమవారం నిర్వహించారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.శ్రీనివాసులు మాట్లాడుతూ కార్యక్రమం సెప్టెంబరు 11 వరకు జరుగుతుందన్నారు. సివిల్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎన్.మునిలక్ష్మి, వైస్‌ప్రిన్సిపల్ సి.హెచ్.డి.వి. సుబ్బారావు, ఎన్‌సీసీ డైరెక్టర్ ఆచార్య ఎస్.నారాయణరెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వార్డెన్ ఆచార్య టి.రమాశ్రీ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ గోపాల్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE OF TIRUPATI
O.S. No. 87 / 2019
N. Chandra Reddy ...Plaintiff
V/s
C. Krupakar Rao and others ...Defendants
SUMMONS TO DEFENDANT NO.3
C.V. Manjunath @ Hemanth, son of C.Venkataramana, aged about 38 years, business, residing at Plot no.30, Upadhyaya Nagar, Tirupati, Tirupati Urban mandal
Please take notice that the above suit in O.S. No. 87 of 2019 on the file of Hon'ble IV Additional District Judge, Tirupati, filed by the plaintiff is posted to 10-09-2026 for your appearance. If you fail to appear before the above said court on 10-09-2026 at 10-30 A.M. either in person or through an Advocate, the above matter will be decided in your absence.
Hearing Date: 10-09-2026
B.NARAHARI REDDY
Advocate for Plaintiff, Tirupati

శ్రీవారి ఆలయం ఎదుట కర్ణాటక ఎంపీ జైరాం రమేష్ తదితరులు

ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి కుటుంబం

దర్శకుడు భరత్ కుటుంబం

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు సోమవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని కర్ణాటక ఎంపీ జైరాం రమేష్, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, కాంగ్రెస్ మాజీ మంత్రి చింతామోహన్, సాయంత్రం వేళలో దర్శకుడు భరత్ కమ్మ దర్శించుకున్నారు.

జనసేన యువజన విభాగం ప్రారంభం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: సెప్టెంబర్ రెండో తేదీన పవన్ కల్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా యువజన విభాగాన్ని నూతనంగా ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ప్రకటించారు. సోమవారం స్థానిక ఎన్జీవో కాలనీలోని కార్యాలయంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, నగర నేతలతో సమావేశం అయ్యారు. ఆ రోజున వేలాది మంది యువత బైక్ ర్యాలీలో పాల్గొంటారని తెలియజేశారు. అనంతరం కేరళ రాష్ట్రం నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా దిశానిర్దేశం చేస్తారని వివరించారు. రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, నగర అధ్యక్షుడు రాజారెడ్డి, జిల్లా నేతలు సరితా నాగరాజు, బత్తెన, మధుబాబు, మురళి పాల్గొన్నారు.

స్తంభాలున్నా వెలుగులు లేవు

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే : తిరుచానూరులోని నారాయణాద్రి ఆసుపత్రి నుంచి శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం వరకు రహదారిలో రెండేళ్లుగా వీధిదీపాలు వెలగడం లేదని శ్రీపద్మావతి రోడ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. రహదారి విస్తరణలో భాగంగా డివైడర్లపై స్తంభాలు, లైట్లు ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్ ఇచ్చినా వినియోగంలోకి తీసుకురాలేదన్నారు. దీంతో రాత్రివేళ భక్తులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సెప్టెంబర్ 15 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తుల రద్దీ పెరగనున్నందున ప్రమాదాల నివారణకు వెంటనే లైట్లు వెలిగించాలని ప్రతినిధులు సోమవారం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కోరారు. ప్రతినిధులు లోకాద్రి నాయుడు, మురహరి చంద్రమౌళి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి వైద్యసేవతో నాణ్యమైన సేవలు

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ప్రముఖ వైద్యనిపుణుల సేవలను నిరుపేద రోగులకు చేరవ చేయడమే శ్రీవారి వైద్యసేవ లక్ష్యమని స్విమ్స్ సంచాలకులు డా.గుడారు జగదీష్ పేర్కొన్నారు. హైదరాబాద్ కామినేని అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ రేడియేషన్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ కిరణ్‌కుమార్ ఈ నెల 31 నుంచి సెప్టెంబరు 2వ తేదీ వరకు శ్రీవారి వైద్యసేవలో భాగంగా స్విమ్స్‌లో సేవలందించనున్నట్లు చెప్పారు. ఆయన క్యాన్సర్ రోగులకు చికిత్స, యువవైద్యులు, పీజీ విద్యార్థులకు బోధన చేయనున్నారని తెలిపారు. సోమవారం డాక్టర్ కిరణ్‌కుమార్ ఓపీ, ఐపీ రోగులకు సేవలందించారని, రేడియేషన్ ఆంకాలజి చికిత్స అవసరమైన రోగులు అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

70వ LIC వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
అతి తక్కువ సమయంలో
ఎక్కువ సంపాదించే క్రమంలో
జీవిత భీమా ఏజెన్సీ కొరకు సంప్రదించండి
AKCS రెడ్డి, LIC
90599 19948, 98490 91300

70వ LIC వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
LIC
LIC వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
Insurance, Housing Loans
Please Contact me
Office : # 22-11-96/8, Gollavanigunta
Near NTR Stadium, Tirupati
9703372171, 9490102677

G.R.P. Raju
LIC Insurance Advisor No. 0140965N
LIC Housing Finance Consultant No. TPH - 0070

LIC
भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA
70వ LIC వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
తిరుపతి బ్రాంచ్ -2 మేనేజర్ గారికి, సిబ్బందికి మరియు పాలసీదారులకు 70వ వసంతోత్సవ శుభాకాంక్షలు.

K.Subbramanyam Reddy
ZM Club Member LIC of India
Since: 1994
D.S.A., JK HOME LOAN CONSULTANCY
LIC HFL, TIRUPATI. Cell: 9440270357

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: ? ఎస్‌బీఐ కాలనీలో రోడ్లపైకి మురుగునీరు వస్తోంది. చాలాకాలంగా మురుగునీటి ప్రవాహంతో దోమలు పెరిగి.. రోగాలు వస్తున్నాయి. పిల్లలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. **- భాస్కర్, కాలనీవాసి** ✓ మురుగునీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తాం. **- డా.యువఅన్వేష్, నగరపాలిక వైద్యాధికారి** ? రెడ్డిగుంటలో తెలుగగంగ నీటి సరఫరా సక్రమంగా లేదు. సమయం తెలపడంతోపాటు కనీసం గంటపాటైనా సరఫరా చేయాలి. **- గంగాధర్, రెడ్డిగుంట** ✓ సంబంధిత ప్రాంత సిబ్బందిని ఆదేశించి సమస్యను పరిష్కరిస్తాం. **- శ్యాంసుందర్, నగరపాలిక ఎస్ఈ**

భానుప్రకాష్ రెడ్డికి పురస్కారం

గురువిత్‌సింగ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న భానుప్రకాష్ రెడ్డి

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదే పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డికి సోమవారం ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో ఉత్తరాంచల్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గురువిత్ సింగ్ చేతుల మీదుగా 'భారత్ గౌరవ్ లైఫ్ అచీవ్‌మెంట్ అవార్డు'ను అందుకున్నారు. ఈ అవార్డును దేశంలోని వివిధ రంగాల్లో సేవాభావం, సాంఘిక, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన వారికి ప్రతి ఏటా ఇస్తున్నారు. ఇందులో భాగంగానే భానుప్రకాష్‌రెడ్డి సనాతన ధర్మంపై విస్తృత ప్రచారం చేస్తున్నందుకు గుర్తుగా ఈ పురస్కారం అందజేశారు.

సేవలు అమూల్యం

రామమోహన్‌రావును సత్కరిస్తున్న సీఎండీ శివశంకర్ లోతేటి

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలోని వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఎఫ్‌ఏసీ డైరెక్టర్, చీఫ్ జనరల్ మేనేజర్ కె.రామమోహన్‌రావు, జనరల్ మేనేజర్లు జి.చక్రపాణి, బి.మురళీధర్‌బాబు సేవలు అమూల్యమని సంస్థ సీఎండీ శివశంకర్ లోతేటి కొనియాడారు. తిరుపతిలోని కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం వారిని సన్మానించారు. చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణా దేవి, ఆర్.పద్మ, ఎన్.శోభావాలంటీనా, సి.హెచ్.రామచంద్రరావు, కె.సంపత్‌కుమార్, ఎస్.రమణ, కంపెనీ సెక్రటరీ బీవీఎస్ ప్రకాష్, జాయింట్ సెక్రటరీ ఎం.గోపాలకృష్ణ, జనరల్ మేనేజర్లు శ్రీకాంత్, వెంకటరాజు, ప్రసాద్, సుబ్బారావు, జగదీష్, రాజశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, లత తదితరులు పాల్గొన్నారు.

2nd/3rd September | EXHIBITION IN
TIRUPATI
11 GENERATIONS of CRAFTMANSHIP
TARA SRI
Tibarumal
gems & jewels

+91 8374874400
ZERO WASTAGE ONLY ON EXHIBITION DAY
FREE FIRST INSTALLMENT SAVINGS SCHEME
OPEN 9AM - 9PM
* T&C APPLIED
HOTEL EKANTE BLISS
NEAR RAMANUJA CIRCLE, RENIGUNTA RD

ప్రిన్సిపల్ నారాయణమ్మతో క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థినులు

క్రీడా పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

తిరుపతి(మహిళా వర్సిటీ): శాప్ ఆధ్వర్యంలో గత నెల 23 నుంచి 29 వరకు తిరుపతిలో జరిగిన అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీల్లో శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినులు వివిధ పోటీల్లో సత్తా చాటారని ప్రిన్సిపల్ నారాయణమ్మ తెలిపారు. సోమవారం విద్యార్థినులను ఆమె అభినందించారు. హాకీ పోటీలో రన్నరప్ స్థానాన్ని సాధించారని పేర్కొన్నారు.

నగరపాలిక కమిషనర్‌కు 29 వినతులు

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ వారం 29 వినతులు అందాయి. కమిషనర్ ఎం.జయకృష్ణ ప్రజల నుంచి ఫోన్, నేరుగా వచ్చిన అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. మురుగునీటి సమస్య, టి.డి.ఆర్ బాండ్లు, అక్రమ నిర్మాణాలు, పలు ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం వినతులు అందాయి.

అధికారులు పార్టీలకతీతంగా పనిచేయాలి

తిరుపతి (గ్రామీణం): మండల అభివృద్ధికి అధికారులు పార్టీలకతీతంగా పనిచేయాలని ఎంపీపీ మాధవరెడ్డి పేర్కొన్నారు. తిరుపతి గ్రామీణ మండల సాధారణ సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. కొన్ని పంచాయతీల్లో కార్యదర్శులు సమస్యలను పట్టించుకోవడం లేదని, పార్టీలకతీతంగా ప్రజలకు సేవలందించాలని కోరారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే అంశంపై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం తిరుపతి కలెక్టరేట్ వద్ద రజక సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఏపీ రజక ఎస్సీ సాధన కమిటీ రాష్ట్ర కన్వీనర్ అక్కినపల్లి లక్ష్మయ్య పాల్గొని మాట్లాడారు. అనంతరం పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. కమిటీ సభ్యులు శివయ్య, అశోక్‌కుమార్, మునిరాజా, మల్లెల నాగరాజు, కుమారస్వామి, మురళి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో అమరావతి జేఏసీ నేతలు

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఉద్యోగులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అమరావతి జేఏసీ జనరల్ సెక్రెటరీ మస్తాన్, జేఏసీ కో- ఛైర్మన్ టి.గోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జేఏసీలోని 96 సంఘాల నాయకులు సోమవారం కలెక్టర్లను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాకుండా ఉద్యోగుల హక్కుల సాధనలో భాగంగానే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

సమాజం.. వైద్యుల మధ్య దూరం తగ్గాలి

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: సమాజం, వైద్యుల మధ్య పెరుగుతున్న దూరాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని స్విమ్స్ మాజీ డైరెక్టర్ డా.ఆర్‌వీ కుమార్ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఆర్‌వీ కుమార్

వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక యశోదానగర్‌లో ఆయనకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. నలభైఏళ్ల వైద్యవృత్తిలో ఎదురైన అనుభవాలను ఆయన పంచుకున్నారు. కేంద్రం ప్రధాన కార్యదర్శి మల్లారపు నాగార్జున, ఏపీఎంసీ మాజీ ఛైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు, ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.రవిప్రభు, రుయా సూపరింటెండెంట్ మనోహర్, డీఎంహెచ్‌ఓ బాలకృష్ణనాయక్, ప్రముఖ సాహితీవేత్త సాకం నాగరాజ, బాలోత్సవం అధ్యక్షుడు టెంకాయల దామోదరం, వేదిక్ వీసీ రాణిసదాశివమూర్తి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

అక్రమాలపై విచారణ జరపాలి

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: వెటర్నరీ వర్సిటీలో వెలుగులోకి వచ్చిన అవినీతి, అక్రమాలు, నకిలీ ధ్రువపత్రాలు, అక్రమ పదోన్నతులు, నిధుల దారి మళ్లింపు వ్యవహారాలపై విచారణ జరపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జయచంద్ర, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో వారు మాట్లాడారు. అధికారులు ఇష్టానుసారంగా తమ అధికారాలను దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. తీవ్రమైన ఆరోపణలు, ఆడిట్ అభ్యంతరాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు



విధి నిర్వహణలో
అంకిత భావంతో సేవలందించి,
అందరి మన్ననలు పొంది,
సహోద్యోగులకు ఆదర్శంగా నిలిచి,
మా శ్రేయస్సుకు అహర్నిశలు
కృషిచేసిన
శ్రీ డి.మురళీక్రిష్ణ గారు
పదవీ విరమణ చేసిన సందర్భంగా
మా హార్దిక శుభాకాంక్షలు.
వీరి శేష జీవితం ఆయురారోగ్యాలతో,
సుఖసంతోషాలతో,
ఆనందంగా గడపాలని
శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని
ప్రార్థిస్తూ...
శ్రీ డి.మురళీ క్రిష్ణ B.Com., B.Ed.,
సెకండరీ గ్రేడ్ టీచర్,
కోట గ్రామం, శ్రీకాళహస్తి మండలం
శ్రీ నర్రా సుబ్రమణ్యం,
శ్రీమతి ఎన్.వెంకటలక్ష్మి
శ్రీ సోము ఉమాపతి
శ్రీమతి ప్రమీల
శ్రీ నర్రా మోహన్‌బాబు
శ్రీ వెంకటరమణ,
శ్రీమతి నాగమణి,
శ్రీమతి ప్రభావతి
శ్రీ నర్రా మధుసూదన్
పిల్లలు మరియు కుటుంబసభ్యులు

భాకరాపేట కనుమ రహదారిలో లారీ దగ్ధం

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: భాకరాపేట కనుమ దారిలో సోమవారం ఉదయం ఓ పైపుల లారీ దగ్ధం కాగా డ్రైవర్ హరికృష్ణ ప్రాణాలతో బయటపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం.. బెంగళూరు నుంచి ఒడిశాకు పైపులలోడుతో వెళ్తున్న లారీ భాకరాపేటలోని కనుమ రహదారిలోని దొనకోటి గంగమ్మ మలుపువద్ద బ్రేక్ ఫెయిలై అదుపుతప్పింది. అనంతరం రోడ్డు పక్కన ఉన్న బండరాయిని ఢీకొనడంతో ఇంజిన్ నుంచి మాటలు వ్యాపించి లారీ దగ్ధమైంది. డ్రైవర్ కిందకు దూకి ప్రాణాలతో బయటపడగా పైపులు మంటల్లో పూర్తిగా కాలిపోయాయి. లారీతోపాటు డీజిల్ ట్యాంకు టైర్లు పేలడంతో మిగతా వాహనదారులు కాసేపు ఆగిపోయారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సురేష్ తెలిపారు.

బండరాయిని ఢీకొని దగ్ధమైన లారీ

దాడిపై కేసు నమోదు

తిరుపతి(నేరవార్తలు), న్యూస్‌టుడే: విలేకరిపై దాడికి పాల్పడ్డ ఘటనపై కేసు నమోదు చేసినట్లు తిరుపతి తూర్పు పీఎస్ శ్రీనివాసులు తెలిపారు. ఎన్జీవోస్ కాలనీకి చెందిన విలేకరి శ్రీనివాస్ ఈ నెల 27న ఐదుగురు మిత్రులతో కలిసి స్నేహితుడు కల్యాణ్ జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. స్థానిక పీకే లేఅవుట్‌లోని కేఆర్‌కే రెసిడెన్సీలో వేడుకలు ముగిశాక బైక్‌పై తిరిగి ఇంటికి వెళ్తుండగా.. పీకే లేఅవుట్‌కు చెందిన జశ్వంత్, ఫయాజ్ బైక్‌ను అడ్డగించి దూషిస్తూ గొడవకు దిగారు. సీసాతో శ్రీనివాస్‌పై దాడి చేశారు. శ్రీనివాస్ స్నేహితులపై కూడా దాడికి యత్నించగా.. ఫంక్షన్ హాల్‌లోని జనాలు రావడంతో పరారయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పలువురికి జరిమానా

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: తిరుపతి ప్రత్యేక కోర్టు రెండో తరగతి న్యాయస్థానం పరిధిలో నమోదైన డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పలువురు నిందితులకు ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానా విధిస్తూ తిరుపతి ప్రత్యేక కోర్టు రెండో తరగతి న్యాయమూర్తి షేక్ కరీముల్లా మస్తాన్ సోమవారం తీర్పు వెలువరించినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. న్యూసెన్స్ కేసుల్లో ఏడుగురికి, ర్యాష్ డ్రైవింగ్ కేసుల్లో ముగ్గురికి కోర్టు జరిమానా విధించింది.

నాగాలమ్మ ఆలయంలో చోరీ

తిరుపతి(నేరవార్తలు), న్యూస్‌టుడే: తిరుపతి ఎంజీ కట్ట వద్ద ఉన్న నాగాలమ్మ ఆలయంలో చోరీ జరిగినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ గేటు తాళాన్ని బ్లేడ్‌తో కత్తిరించి లోపలికి ప్రవేశించి హుండీలోని రూ.2,500 నగదు తీసుకెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

మృత్యుంజయుడికి విశేషాభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీమృత్యుంజయ స్వామికి విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం గోక్షీరంతో పాటు వివిధ పూజా ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అలంకరణల అనంతరం ధూపదీప నివేదనలు సమర్పించారు. ఈ విశేషోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఎండుతున్న వరి పంటను పరిశీలిస్తున్న రైతులు, సీఐటీయూ నాయకులు

విద్యుత్తు కోతలు.. ఆవిరవుతున్న ఆశలు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: ఎల్‌నినో ప్రభావానికి తోడు.. అప్రకటిత విద్యుత్తు కోతలు విధిస్తున్న కారణంగా చేతికందొస్తున్న వరి పంటలు నిలువునా ఎండిపోయే పరిస్థితి దాపురించినట్లు మండలంలోని చేమూరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పరిధిలోని వరి పంటను సోమవారం సీఐటీయూ నాయకులతో కలిసి పరిశీలించారు. మోటార్ల కింద సాగు చేసిన పంటలు నీటి తడులు ఆవిరై ఎండుతుండగా, మోటార్లు కాలిపోతున్నాయని వాపోయారు. విద్యుత్తు సిబ్బంది నిర్లక్ష్యంపై మండిపడ్డారు.

మాదకద్రవ్యాల వినియోగంతో అనర్థాలు

మాదకద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న న్యాయవాదులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల వినియోగానికి యువత దూరంగా ఉండాలని న్యాయవాదులు కోరారు. పట్టణంలోని వంశీ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం న్యాయవిజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డ్రగ్స్ కారణంగా తలెత్తే అనర్థాలు, సామాజిక మాధ్యమాలు, రీల్స్‌కు అలవాటు పడటం వల్లే సమయం వృథాతో పాటు చదువులో వెనుకబడి లక్ష్య సాధనలో అవస్థలు తప్పవని తెలిపారు. న్యాయవాదులు రాజేశ్వరరావు, శ్రీరామ్, రమేష్‌బాబు పారా లీగల్ వాలంటీర్లు, కళాశాల నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వృథా.. తప్పదు వ్యధ

రాజీవ్‌నగర్‌లో తాగునీటి కుళాయి నుంచి వృథా అవుతున్న తాగునీరు

పట్టణ జనాభా: 96,729, వార్డులు: 35
నివాస గృహాలు: 20,490
చేతికుళాయిల సంఖ్య: 7,200
రక్షిత మంచినీటి పథకాలు: 9

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తెలుగుగంగ పుణ్యమా అంటూ ఇప్పటి వరకు తాగునీటి ఇబ్బందులు తలెత్తలేదు. నీటి నిల్వలు పుష్కలంగా ఉన్నాయని వృథా చేస్తే మాత్రం మళ్లీ ఇబ్బందులు తప్పవు మరి. ఎల్‌నినో ప్రభావంతో వర్షాల జాడ కన్పించడం లేదు. తాగునీటి దాహార్తికి కండలేరు జలాశయం నుంచి వచ్చే నీటిని వీలైనంత మేర వేసవి జలాశయానికి నింపుతున్నారు. తద్వారా తాగునీటి ఇబ్బందులకు అవకాశం లేకుండా నీటిని సరఫరా చేస్తున్నారు.

దాహం తీర్చే జలాశయం: పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు దరిచేరకుండా ఉండేందుకు వీలుగా ఏర్పాటు చేసిన వేసవి జలాశయం ఆదుకుంటోంది. 68 ఎంసీఎఫ్‌టీల సామర్థ్యం కలిగి ఉండటంతో ఒక్కసారి పూర్తిగా నింపితే మూడు నెలల పాటు తాగునీటికి ఇబ్బందులు ఉండవు. ప్రస్తుతం కండలేరు జలాశయం నుంచి తెలుగుగంగ గుండా నీటి సరఫరా జరుగుతున్న నేపథ్యంలో వేసవి జలాశయానికి నీటి నిల్వలు వచ్చి చేరుతున్నాయి. ప్రస్తుతం సుమారు 50 ఎంసీఎఫ్‌టీల మేర నీటి నిల్వలున్నాయి.

తాగునీరు అందించే వేసవి జలాశయం

పొదుపుగా వాడుకుంటే ఉపయోగం:

తాగునీటిని మరింత పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు మరింత ఆలస్యమయ్యే పరిస్థితి కన్పిస్తోంది. ఈ నేపథ్యంలో ఉన్న నీటిని పొదుపుగా వాడుకోకుంటే మళ్లీ ఇబ్బందులు తప్పవు. పట్టణ వ్యాప్తంగా తాగునీటి లీకేజీలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు మూతలేని కుళాయిలు గుర్తించి వాటికి మూతలు అందుబాటులోకి తీసుకువచ్చేలా అధికారులు శ్రద్ధ చూపాల్సి ఉంది.

కృష్ణారెడ్డి సేవలు అభినందనీయం

శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయ డిప్యూటీ ఈవో ఎన్.ఆర్. కృష్ణారెడ్డి సేవలు అభినందనీయమని ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బి.కె.వెంకటేశులు సంయుక్తగా అన్నారు. పదవీ విరమణ సందర్భంగా సోమవారం పరిపాలన భవనంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సంబంధం, కరుణ, ఏఈవోలు విద్యాసాగర్‌రెడ్డి, లోకేష్‌బాబు, హేమమాలిని, మోహన్, ఈఈ శ్రీనివాసరాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు

రేణిగుంట: కరకంబాడి పంచాయతీలో కొలువైన శ్రీకట్టపుట్టాలమ్మ ఆలయ హుండీని లెక్కించినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ పాడి రాజేంద్ర తెలిపారు. సోమవారం గ్రామానికి చెందిన పెద్దల సమక్షంలో ఆలయ ఆవరణలో హుండీ లెక్కింపు చేపట్టారు. ఐదు నెలలకు గాను రూ.13.45 లక్షలు వచ్చినట్లు తెలిపారు. ఈ నగదును ఆలయ బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఎంజీ రమేష్‌బాబు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

సంకటహర హోమంలో పాల్గొన్న ఆలయ ఈవో వెంకటేశులు, ఈఈ శ్రీనివాసరాజు తదితరులు

శాస్త్రోక్తంగా సంకటహర హోమం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీఅంజి అంజి వినాయకస్వామి ఆలయం వద్ద సంకటహర హోమాన్ని ఆగమోక్తంగా నిర్వహించారు. సంకటహర చతుర్థిని పురస్కరించుకుని సోమవారం యాగపూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఆగమోక్తంగా జరిపారు. వినాయకస్వామికి గోక్షీరంతో పాటు వివిధ పూజా ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాల అనంతరం వెండి ఉడుపులతో అలంకరణలు చేపట్టారు. ధూపదీప నివేదనలు సమర్పించారు. ఈ విశేషోత్సవంలో పాల్గొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేశులు, ఈఈ శ్రీనివాసరాజు, ట్రస్టుబోర్డు సభ్యులు గుర్రప్పశెట్టి, ప్రధాన అర్చకులు కరుణాగురుకుల్, తనిఖీ అధికారి హరియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

చిట్వేలి(పుల్లంపేట), న్యూస్‌టుడే: గ్రామీణులకు మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, ఖాదీ గ్రామీణ పరిశ్రమల ఛైర్మన్ కేకే చౌదరి, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ్‌నాయుడు అన్నారు. సోమవారం చిట్వేలి మండల పరిధిలోని సి.కందులవారిపల్లెలో రూ.68 లక్షలతో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ భవనం, గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండటంతో చిన్నచిన్న ఆరోగ్య పరమైన సమస్యలకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. కూటమి నాయకులు విశ్వేశ్వరనాయుడు, లారీ సుబ్బరాయుడు, కాకర్ల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న కుడా ఛైర్మన్ రూపానందరెడ్డి

శుభ్రమైన ఆహారం అందించాలి.. రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ఆకలితో వచ్చే వారికి శుభ్రమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని చిట్వేల్ రోడ్డులోని అన్న క్యాంటీన్‌ను సోమవారం ఆయన పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లలో పేదలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు.

సుస్థిర ప్రణాళికలతో గ్రామాభివృద్ధి సాధ్యం

నారాయణవనం, న్యూస్‌టుడే: సుస్థిర ప్రణాళికలతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఏపీఎం ధనంజయరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వీఓఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీసీలు సురేష్, రాజేశ్వరి, నిమ్మి, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు పట్టాలివ్వాలి

వరదయ్యపాళెం: పాదిరికుప్పం రెవెన్యూలోని శోత్రియ భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులకు పట్టాలివ్వాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంబాకం చిన్నిరాజ్ డిమాండ్ చేశారు. పాండూరులో సోమవారం సీపీఐ కార్యవర్గ సమావేశాన్ని మండల కార్యదర్శి మురళి అధ్యక్షతన నిర్వహించారు. ఎన్నికల హామీల మేరకు అర్హులైన పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

కారణిమిట్ట భూ సమస్య పరిష్కరించాలి

బీఎన్‌కండ్రిగ: కారణిమిట్ట గ్రామంలో ఎస్సీ, ఎస్టీల భూ సమస్యను పరిష్కరించాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ప్రభుత్వం 1971వ సంవత్సరంలో పేదలకు 60 ఎకరాల భూములకు పట్టాలిచ్చిందన్నారు. ఆ భూములను సాగు చేసుకుంటుండగా అప్పట్లో అటవీశాఖ అధికారులు తమ పరిధిలోకి వస్తాయని సాగును అడ్డుకున్నారన్నారు. అప్పటి నుంచి ఈ సమస్యపై పోరాడుతున్నా అధికారులు, నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. అధికారులు స్పందించని పక్షంలో ప్రత్యక్ష పోరాటాలకు వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీపీఐ ప్రాంతీయ కార్యదర్శి చిన్నరాజ్, నాయకులు చొక్కలింగం, ధనుంజయనాయుడు, రమణయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

రవిపిళ్లైకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

రవిపిళ్లైకు ఘన స్వాగతం

రేణిగుంట: ప్రముఖ పారిశ్రామికవేత్త, పద్మశ్రీ రవిపిళ్లైకు రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. తిరుమల, శ్రీకాళహస్తి ఆలయాలను దర్శించుకునేందుకు సోమవారం ప్రత్యేక విమానంలో ఆయన బహ్రెయిన్ దేశం నుంచి కుటుంబ సభ్యులతో ఇక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ఆయనకు భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లంశెట్టి ధర్మరాజు, వీఎస్ గోపాలకృష్ణ, భాజపా నాయకులు నరేష్‌రాయల్, రాజారాయల్, రమణ, వేణు, తదితరులు స్వాగతం పలికారు.

ప్రైవేటు వసూళ్లను నిలువరించండి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో హిందూ శ్మశానవాటిక వద్ద ప్రైవేటు వ్యక్తుల అక్రమ వసూళ్లు ఎక్కువయ్యాయని దీన్ని నిలువరించాలని స్వచ్ఛంద సేవకులు డిమాండ్ చేశారు. ఈ విషయమై సోమవారం పురపాలక సంఘ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మృతదేహాలకు దహనం, ఖననం చేయాలంటే వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, అలా ఇవ్వని పక్షంలో మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించకుండా అడ్డుపడుతున్నారని తెలిపారు. పురపాలక సంఘ అధికారులు జోక్యం చేసుకుని నిర్దేశిత మొత్తాలు వసూలు చేసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగుల నియామకాల్లో నిబంధనలు పాటించాలి

కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

నాగలాపురం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు, రేషన్ దుకాణ డీలర్ల నియామకంలో నిబంధనలు పాటించాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. సోమవారం తిరుపతిలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌లో ఈ మేరకు వినతి పత్రాన్ని అందించారు. కేవీబీపురం మండలంలోని రంగయ్యగుంటలో క్వారీని రద్దు చేయటంతో పాటు రాయలచెరువు బాధితులకు కలెక్టర్ లాగిన్‌లో నిలిచిన పరిహారాన్ని విడుదల చేయాలని కోరారు. వరదయ్యపాళెం మండలం కంచరపాళెం ఎస్టీకాలనీలో స్థానికులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలన్నారు.

రైతు సంక్షేమమే కూటమి లక్ష్యం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా చేసుకున్నట్లు వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల రవి అన్నారు. పట్టణంలోని బీసీ విభాగ కార్యాలయంలో సోమవారం సమావేశమయ్యారు. తీవ్ర వర్షాభావంతో ఇబ్బందులు పడుతున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా రైతులకు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత నారా చంద్రబాబునాయుడుకు దక్కుతుందని తెలిపారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టు ద్వారా నీటి విడుదల చేపట్టడం పట్ల రైతుల ఆనందానికి అవధుల్లేవని తెలిపారు. సమావేశంలో నేతలు ఉమేష్, భాస్కర్, నారాయణ, చంద్రశేఖర్, మణి, శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆ.. సయమంలోనే అధికారులను కలవాలి..!

కార్యాలయం నోటీసు బోర్డులో సందర్శన వేళలు

కేవీబీపురం, న్యూస్‌టుడే: పీజీఆర్‌ఎస్ నిర్వహించే రోజు మినహా మిగిలిన రోజుల్లో నిర్ణీత సమయంలోనే ప్రజలు అధికారులను కలవాలని నోటీసులు అంటించిన ఘటన కేవీబీపురం తహసీల్దార్ కార్యాలయంలో చోటు చేసుకుంది. అర్జీలతో కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అక్కడ అంటించిన నోటీసులను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సోమవారం మినహా మిలిగిన రోజుల్లో మధ్యాహ్నం గం.12ల నుంచి గం.1:30లోపు అధికారులను కలవాలని నోటీసులు అంటించడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భూ సమస్యలు, ఇతర ధ్రువీకరణ పత్రాలకు రైతులు, విద్యార్థులు తిరుగుతుంటారు. ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం కార్యాలయాల్లో కూర్చొన్న అధికారులు.. నిర్ణీత సమయంలోనే కలవాలని ఆదేశాలు జారీ చేయడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ స్పందన మాట్లాడుతూ రోజూ సమస్యలపై చర్చించటం వల్ల ఇబ్బందిగా ఉంది. అందుకే ఇలా సందర్శన వేళలు నిర్ణయించామన్నారు. డీఆర్వో నరసింహులను వివరణ కోరాగా నిర్ణీత సమయంలోనే అధికారులను కలవాలనే నిబంధన లేదు. ఈ ఘటనపై విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.

హుండీల ఆదాయం రూ.5.21 లక్షలు

నాగలాపురం, న్యూస్‌టుడే: సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయ హుండీల లెక్కింపును సోమవారం దేవదాయ శాఖ డివిజన్ తనిఖీ అధికారి ఫణిరాజశయన ఆధ్వర్యంలో నిర్వహించారు. 37 రోజులకు రూ.5,21,812 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో లత తెలిపారు.

అర్జీల్లో సమస్యను స్పష్టంగా తెలపాలి

పుల్లంపేట: పీజీఆర్‌ఎస్‌లో అందించే అర్జీల్లో సమస్యను స్పష్టంగా తెలియజేయాలని తహసీల్దారు మురళీకృష్ణ కోరారు. సోమవారం తహసీల్దారు పీజీఆర్‌ఎస్‌లో అర్జీలు సమర్పించారు. రెవెన్యూ పరమైన సమస్యను స్పష్టంగా చూపించాలన్నారు.

నేడే ఓటర్ల విచారణ

రేణిగుంట: ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ(ఎస్‌ఐఆర్-2026)లో భాగంగా రేణిగుంట మండలంలోని 202, 203 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి విచారణకు నోటీసులు అందుకున్న ఓటర్లు సెప్టెంబర్ 1న హాజరు కావాలని అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి శ్రావణ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు నాలుగో తేదీన హాజరు కావాల్సినవారు ముందుగా ఒకటో తేదీన హాజరు కావాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల ఛైర్మన్ డా.అశోకరాజు

ఇంజినీరింగ్ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

నారాయణవనం, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవసరమైన నైపుణ్యాలు, ఆలోచనా శక్తిని పెంపొందించుకోవాలని సిద్ధార్థ కళాశాల ఛైర్మన్ అశోక్‌రాజు సూచించారు. సోమవారం కళాశాల ఆడిటోరియంలో 2026-27 విద్యా సంవత్సరంలో కొత్తగా చేరిన డిప్లొమా, బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ డే నిర్వహించారు. ప్రిన్సిపల్స్ రమేష్‌కుమార్, జనార్దన్‌రాజు, రమేష్, వైస్ ప్రిన్సిపల్ మధు, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిరాహార దీక్ష చేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

జీతాలు వెంటనే చెల్లించాలి

సత్యవేడు, న్యూస్‌టుడే: గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు వేతనాన్ని కనీసం రూ.26వేలు అందజేయాలని, పెండింగ్‌లోని జీతాలను వెంటనే చెల్లించాలని సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఎదుట సీఐటీయూ నాయకులు, కార్మికులు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మునస్వామి, చెల్లయ్య, అనిల్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీలు నిర్వహించాలి.. నాగలాపురం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్ కమిటీ తనిఖీ కేంద్రాల్లో పన్ను వసూలుకు తప్పనిసరిగా డిజిటల్ లావాదేవీలను అనుసరించాలని ఏఎంసీ ఛైర్మన్ జాన్సన్ సూచించారు. స్థానిక కమిటీ ఆవరణలో సోమవారం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గ్రేడ్-2 గా ఉన్న ఏఎంసీని గ్రేడ్-1గా ఉన్నతీకరించడమే లక్ష్యంగా సిబ్బంది పని చేయాలన్నారు. కమిటీ పరిధిలోని నాలుగు తనిఖీ కేంద్రాల్లో పన్ను వసూలు అనంతరం రశీదులు లేకుండా వాహనాలు వెళ్లరాదని సూచించారు.

నిత్యావసర సరకుల ధరలను నియంత్రించాలి.. చిట్వేలి(పుల్లంపేట), న్యూస్‌టుడే: రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర సరకుల ధరలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పందికాళ్ల మణి డిమాండ్ చేశారు. సోమవారం చిట్వేలి మండల కేంద్రంలో జరిగిన రైతు సంఘం సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. శంకరయ్య, నరసింహాచారి, నాగయ్య, చలపతిరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

మహా కుంభాభిషేకం.. పెనగలూరు(పుల్లంపేట), న్యూస్‌టుడే: పెనగలూరు మండలం ఇండ్లూరు గ్రామంలోని వరసిద్ధి వినాయక ఆలయంలో సోమవారం మహా కుంభాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత స్వామి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమాలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు.

అసాంఘిక కార్యక్రమాలపై డ్రోన్లతో నిఘా.. ఓబులవారిపల్లె(రైల్వేకోడూరు): బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యక్రమాలపై డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేసినట్లు రైల్వేకోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు, ఓబులవారిపల్లె ఎస్సై సుజన్‌కుమార్ తెలిపారు. సోమవారం ఓబులవారిపల్లె పరిధిలోని పలు ప్రాంతాలను డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతుంటే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు.

ఘనంగా వినాయక విగ్రహ ప్రతిష్ఠ.. పెనగలూరు(పుల్లంపేట): పెనగలూరు మండల పరిధిలోని ఓబిలి పంచాయతీలోని బీసీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆలయంలో వినాయక విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. సోమవారం వివిధ హోమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్నదానం చేశారు.

LIC 70వ LIC వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు

మా పాలసీదారులకు, ఏజెంట్ మిత్రులకు, LIC అధికారులకు, LIC సిబ్బందికి మరియు ప్రతి ఒక్కరికీ మా హార్దిక శుభాకాంక్షలు.



కస్తూరి సుబ్రమణ్యం
CM క్లబ్ మెంబర్,
రైల్వేకోడూరు, CELL : 9440075840.

బీళ్లు.. అప్పులతో కన్నీళ్లు

వర్షాభావ పరిస్థితులు రైతులను కుదిపేస్తున్నాయి. సెప్టెంబరు ప్రారంభమయ్యేలోపే రబీకి సన్నాహాలు సిద్ధమయ్యేవి. అయితే వరుణుడి కరుణ లేక పోవడంతో ఇంకనూ పలు చోట్ల పొలాలన్నీ బీళ్లుగానే దర్శనమిస్తున్నాయి. చెరువుల్లో నీటి నిల్వలు లేక పోవడం, బోర్లు, బావులు అడుగంటి పోవడంతో రైతుల పరిస్థితి అయోమయంగా మారుతోంది. కొందరు అప్పులు చేసి మరీ వ్యవసాయ బోర్లు వేయించుకుంటున్నారు. ఒక్కో బోరుకు సుమారు రూ.1.50 లక్షలు వ్యయం చేస్తున్నా ఆశించిన మేర నీటి నిల్వల జాడ కన్పించక పోవడంతో రైతులు ఆవేదనకు గురికావాల్సి వస్తోంది. - **న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

పోలీసు యాక్ట్ అమలు

రేణిగుంట, న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రేణిగుంట పోలీసు సబ్ డివిజన్ పరిధిలో సెప్టెంబర్ 30వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉన్నట్లు డీఎస్పీ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో డివిజన్ పరిధిలోని రేణిగుంట పట్టణం, గ్రామీణ, ఏర్పేడు, రైల్వే కోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేల్, పుల్లంపేట, పెనగలూరు పోలీసు స్టేషన్ల పరిధిలో పోలీసు శాఖ ముందస్తు అనుమతి లేకుండా సమావేశాలు, సభలు, ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించరాదన్నారు.

అనుచిత ప్రవర్తనపై కేసు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: మహిళలతో అనుచితంగా ప్రవర్తించిన ప్రైవేటు బస్సు డ్రైవర్‌పై శ్రీకాళహస్తి రెండో పట్టణ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కూడలి సమీపంలో శ్రీసిటీకి చెందిన బస్సు-లారీ పరస్పరం ఢీకొన్నాయి. అనంతరం మద్యం మత్తులో ఉన్న డ్రైవర్లు ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఆగిఉన్న ఆటో కూర్చున్న ఇద్దరు మహిళలతో బస్సు డ్రైవర్ అసభ్యకరంగా ప్రవర్తించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. బస్సును సీజ్‌చేసి నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు పోలీసులు తెలిపారు.

పింఛన్ల నగదు మాయం.. శ్రీకాళహస్తి గ్రామీణం: బ్యాంకు నుంచి తీసుకొస్తుండగా రూ.1.21లక్షల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల నగదు మాయమైంది. ఈ ఘటన శ్రీకాళహస్తి మండలంలోని సుబ్బానాయుడుకండ్రిగ సచివాలయ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. సెప్టెంబర్ నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 1వ తేదీ నుంచి పంపిణీ చేయాల్సి ఉంది. ఈ నగదును సోమవారం బ్యాంకు నుంచి తీసుకొస్తుండగా బ్యాగులోని రూ.1,21,500లు మాయమయ్యాయి.

అన్నదమ్ములపై దాడి.. పెనగలూరు(పుల్లంపేట), న్యూస్‌టుడే: పొందలూరుకు చెందిన అన్నదమ్ములు వెంకటరమణ, శివయ్యలు చక్రంపేటలో తెదేపా ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఇది గమనించిన స్థానికులు సురేష్‌రెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, జగన్‌మోహన్‌రాజు, మరికొందరు అడ్డుకున్నారు. దీంతో వారి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుని ఘర్షణకు దారి తీసింది. అన్నదమ్ములపై దాడి చేసి గాయ పరిచారు. గాయపడిన వ్యక్తులను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

రాయచోటి, న్యూస్‌టుడే: మండలంలోని దిగువ అబ్బవరంలో వరకట్న వేధింపులు భరించలేక ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిందని డీఎస్పీ కృష్ణమోహన్ సోమవారం తెలిపారు. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలానికి చెందిన లావణ్య(25)కు ఆరేళ్ల క్రితం అబ్బవరానికి చెందిన ప్రసాద్‌తో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు. ప్రసాద్, ఆయన అవ్వ, తాత. లావణ్యను తరచూ అదనపు కట్నం తీసుకురావాలని వేధిస్తుండటంతో తాళలేక 15 రోజుల క్రితం లావణ్య ఒంటికి నిప్పంటించుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. తీవ్రంగా గాయపడిన ఆమె తిరుపతిలోని స్విమ్స్, ఇతర ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు భర్త ప్రసాద్, అవ్వ, తాతపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ పేర్కొన్నారు.

LIC భారతీయ జీవన బీమా నిగమ్ LIFE INSURANCE CORPORATION OF INDIA 70వ LIC వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు

LIC వ్యవస్థాపక దినోత్సవం శుభసందర్భంగా రైల్వేకోడూరు LIC శాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ గారికి, డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు, LIC అధికారులకు, ఏజెంట్లకు మరియు నా పాలసీదార్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

◆ జీవిత బీమా చేయండి - ధీమాగా ఉండండి



కటికం సుబ్రమణ్యం
GALAXY CLUB & MDRT
Code : 0212765D,
M007865D,
CLIA అడ్వైజర్
కటికంవారిపల్లి,
ఓబులవారిపల్లి (మం),
CELL:
8247482140.

(c) eenadu

సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

బ్యారేజీకి చేరుకున్న గంగజలాలు

వాకాడు, న్యూస్‌టుడే: స్థానిక స్వర్ణముఖి బ్యారేజీకి తెలుగుగంగ జలాలు చేరుకున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో రెండు నెలలుగా ఎడారిగా మారిన బ్యారేజీ గంగజలాల రాకతో జలకళ సంతరించుకొంది. తాగునీటి అవసరాలకు ఈ నీరు ఉపయోగపడుతుందని ఇంజినీర్లు తెలిపారు. బ్యారేజీ పరిధిలోని వాకాడు, కోట, చిట్టమూరు, దొరవారిసత్రం మండలాల్లోని వంద గ్రామాలకు తాగునీటి అవసరాలకు ఈ నీటిని వినియోగించనున్నారు. బ్యారేజీ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరగనున్నట్లు స్థానికులు తెలిపారు.

బ్యారేజీ వద్ద గంగజలాలు

గూడూరులో నిమ్మ ధరలు
మొదటి రకం: కేజీ రూ. 120 నుంచి రూ. 180 వరకు
రెండో రకం: కిలో రూ. 70 నుంచి రూ. 120 వరకు

కోళ్ల ధరలు
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్ (రైతు ధర)	114
లేయర్	140
బ్రాయిలర్	212
బ్రాయిలర్ స్కిన్‌లెస్	234
లేయర్ మాంసం	238

కిసాన్‌మేళా నేడు

వెంకటగిరి, న్యూస్‌టుడే: అగ్రి ఎక్స్‌పో కిసాన్ మేళా మంగళవారం నాయుడుపేటలో నిర్వహిస్తున్నట్లు వ్యవసాయశాఖ ఏడీ అనసూయ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో సాంకేతిక పరికరాలను ప్రదర్శిస్తారన్నారు. వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాలకు చెందిన రైతులు ఈ మేళాకు హాజరు కావాలని కోరారు.

కూటమి ప్రభుత్వంలో సంతోషంగా ప్రజలు: ఎమ్మెల్యే

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని ప్రజలందరూ సంతోషంగా జీవనం సాగిస్తున్నారని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. మండలంలోని ముప్పలగుంటలో సోమవారం రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు శాంతియుత వాతావరణంలో సంతోషంగా ఉన్నారని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయన్నారు. ఈ సందర్భంగా తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని పలువురు మహిళలు ఎమ్మెల్యేను కోరారు. మండల తెదేపా అధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు, ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ రత్నయ్య, ఉదయకుమార్, కృష్ణమూర్తి, మల్లికార్జున్‌యాదవ్, చంద్రయ్యనాయుడు, రవీంద్రనాయుడు, స్థానిక నాయకులు ఎలిషా, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, తెదేపా నాయకులు

పీజీఆర్ఎస్‌కు ఎనిమిది అర్జీలు

ఓజిలి, న్యూస్‌టుడే: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు ప్రజల నుంచి ఎనిమిది అర్జీలు అందినట్లు తహసీల్దార్ అశోక్‌రెడ్డి తెలిపారు. వాటిలో భూ సమస్యలకు సంబంధించిన అర్జీలు ఉన్నట్లు తెలిపారు. పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నారాయణరెడ్డి, ఏవో వరప్రసాద్, జమీర్, మధుసూదన్‌రావు, ఏఈలు అనిల్‌కుమార్, సురేష్‌బాబు, రవి, పద్మ, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుగంగ జలాలు.. పంటలు కళకళ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: ఎల్‌నినో ముప్పును అధిగమించేందుకు అన్నదాతలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తాగు, సాగు నీటిని చెరువుల్లో నిల్వ చేసుకుంటున్నారు. రానున్న ముప్పును బట్టి అడుగులు వేస్తున్నారు. కరవు పరిస్థితులను ఎదుర్కొనే నీటి ఎద్దడి గ్రామాల్లో తెలుగుగంగ జలాలతో నేడు చెరువుల్లో జలకళ కనిపిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని చెరువుల నీటితో నిండుగా పంట పొలాలు పచ్చగా దర్శనమిస్తున్నాయి.

● నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి, దొరవారిసత్రం, చిట్టమూరు మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల చెరువులకు తెలుగుగంగ జలాలు చేరుతున్నాయి. కండలేరు జలాశయం నుంచి సత్యసాయి కాల్వ వెంకటగిరి సమీప ఉత్తపల్లి స్లూయిస్ నుంచి సీవ బ్రాంచి ద్వారా ఆర్ కాల్వలో ఓజిలి, బాలాయపల్లి మండలాల్లోని తిరుమలపూడి, కుదిరి, మాచవరం, మనవాలి, ముమ్మయపాలెం, బల్లవోలు గ్రామాల మీదుగా పారుతోంది. దీంతో ఈ గ్రామాల్లోని చెరువులకు గంగ జలాలను తరలించుకుని చెరువులను నింపుకుంటున్నారు. ఈ కాల్వలోని నీరు నాయుడుపేట, పెళ్లకూరు, బాలాయపల్లి, ఓజిలి, చిట్టమూరు మండలాల్లోని గ్రామాల్లో పారే మామిడి కాల్వకు చేరుతున్నాయి. దీంతో మామిడికాల్వ పొడవునా వ్యవసాయ ఫిల్టర్ పాయింట్లతో పంటలను సాగు చేస్తుంటారు.

నాయుడుపేట మండలం ద్వారకాపురం చెరువులో నిండుగా నీరు

మిట్టపల్లి గ్రామాల్లో వందల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. ఇలా ఓజిలి మండలంలోని పలు గ్రామాల్లో పంటలు పండుతున్నాయి. దొరవారిసత్రం మండలం నెల్లబల్లి, పరసరం గ్రామాలు, నాయుడుపేట మండలం అరవపేరిమిడి, పుదూరు, పూడేరు బిరదవాడ, పెళ్లకూరు మండలం పునబాక, అర్ధమాల, చెంబేడు, చిన్నవెనాయుడుపేట, మోదుగులపాళెం, శిరసనంబేడు, చెరువులకు తెలుగు గంగ 7వ బ్రాంచి కాల్వ నీరు చేరుతోంది. మరోవైపు గంగ జలాలు స్వర్ణముఖినదిలోనూ పారడంతో పరీవాహక ప్రాంతాలకు సాగు, తాగునీరు అందుతోంది.

కరవు పల్లెల్లో సిరుల సాగు

ఆయకట్టులో వరి సాగు

తెలుగుగంగ జలాలు రావడంతో ఓజిలి, నాయుడుపేట మండలాల్లోని ద్వారకాపురం పరిసర గ్రామాల్లోని చెరువులకు నీరు చేరుతోంది. ఒకప్పుడు పంటల సాగుకు తీవ్ర ఇక్కట్లు పడే పరిస్థితి. అలాంటిది కొన్నేళ్లుగా తెలుగుగంగ జలాలు రావడంతో రెండు మూడు కార్లు సాగు చేసుకుంటున్నారు. కూరగాయలు, వాణిజ్య పంటలను సాగు చేస్తున్నారు. చెరువుల్లో ఏడాది పొడవునా నీరు నిల్వ ఉండటంతో తాగు, సాగు నీరుగా వినియోగించుకుంటున్నారు. నీటి కొరతతో కొట్టు

ఎల్‌నినో ముప్పును అధిగమించేలా

ఎల్‌నినో ముప్పుతో ఎండల తీవ్రత పెరిగింది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులను గమనించిన రైతులు పంటల సాగుపై అప్రమత్తం అవుతున్నారు. వ్యవసాయ, ఇతర శాఖల అధికారుల సూచనలతో వరిసాగును బదులుగా ఆరుతడి పంటల సాగుకు సమాయత్తం అవుతున్నారు. సాధారణంగా ఈ ప్రాంతంలో నవంబరు, డిసెంబరు నెలల్లో వరి సాగు చేస్తారు. వర్షాలను బట్టి పంటలు పండిస్తారు. వరికి ప్రత్యామ్నాయంగా అపరాల సాగుకు సిద్ధపడుతున్నారు. ప్రభుత్వ అధికారులు రాయితీ ఆరుతడి పంటల విత్తనాలు, పశుగ్రాసం పెంచేలా ప్రోత్సహిస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
సమయం 10 AM TO 1 PM
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966

వెంకటగిరి, న్యూస్‌టుడే: ? పట్టణంలోని కాశీవిశ్వనాథ స్వామి ఆలయం నుంచి ఆనందపురం వెళ్లే మార్గంలోని అంకమ్మ ఆలయ సమీపంలో సైడు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. పుర అధికారులు స్పందించి కాలువలను పరిశుభ్రం చేయాలి. - **శంకరయ్య, వెంకటగిరి** ✔ కాలువలో వ్యర్థాలు తొలగించేందుకు పారిశుద్ధ్య కార్మికులకు తగు సూచనలు చేస్తాం. - **రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు

మాట్లాడుతున్న సీఐ మురళీకృష్ణ

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటేనే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సీఐ మురళీకృష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రైవేటు ఫక్షన్ హాలులో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో 'మాదకద్రవ్యాల దుర్వినియోగం-దుష్ప్రభావాలు'పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకుడు లోకేశ్, ఎక్సైజ్ సీఐ సురేంద్ర, ఎస్సైలు శ్రీనివాసులు, మహేష్, దనుంజయ, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలపై దృష్టి సారించాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే: క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రోటరీ క్లబ్ అధ్యక్షుడు ధనుంజయ అన్నారు. పట్టణంలోని బీసీ గురుకుల పాఠశాలలో సోమవారం జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుపైనే కాకుండా క్రీడల పట్ల దృష్టి సారించాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు అలవడితే జీవితంలో ఎలాంటి సమస్యనైనా ఎదుర్కోవచ్చన్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు కామేశ్వరి, కార్యదర్శి మాధవి, సభ్యులు మల్లమ్మ, విజయలక్ష్మి, రోటరీ చార్టర్ అధ్యక్షుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో సమగ్ర అభివృద్ధి

బాలాయపల్లి, న్యూస్‌టుడే: పొదుపు మహిళలు గ్రామస్థాయిలో సమస్యలు, అందుబాటులో ఉండే వనరులను గుర్తించి తద్వారా అభివృద్ధికి బాటలు వేయడానికి వీవోఏలు బాధ్యత వహించాలని వెలుగు ఏపీఎం యాళ్ల కిరణ్ సూచించారు. ఈ అంశంపై స్థానిక కార్యాలయంలో సోమవారం వీవోఏలకు శిక్షణ నిర్వహించారు. గ్రామాన్ని ఒక యూనిట్‌గా గుర్తించి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అక్టోబరు 2న నిర్వహించే గ్రామ సభల్లో ఆయా గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కమిటీలు ప్రతిపాదనలను తీర్మానించి నివేదికలు ప్రభుత్వానికి పంపాలనేది ప్రభుత్వ నిర్ణయమన్నారు. వెలుగు సీసీ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

పద్యాల పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

విద్యార్థి తనుశ్రీని అభినందిస్తున్న హెచ్‌ఎం రవికుమార్, ఉపాధ్యాయులు

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: పద్యాల పోటీల్లో మండలంలోని తల్లంపాడు ఆదర్శ ప్రాథమిక పాఠశాల అయిదో తరగతి విద్యార్థిని ఎం.తనుశ్రీ ప్రతిభ కనపరిచింది. ఆదివారం సాయంత్రం సూళ్లూరుపేట పట్టణంలోని సత్యసాయి మందిరంలో నిర్వహించిన పద్యాల పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. దీంతో సోమవారం పాఠశాల హెచ్‌ఎం రవికుమార్, ఉపాధ్యాయులు హుసేన్‌బాబు, శ్రీనివాసులు అభినందించారు. జ్ఞాపిక, ధ్రువపత్రాలు, విద్యాసామగ్రి అందజేశారు.

మరమ్మతులకు గురైన చేతిపంపు

సూళ్లూరుపేట మండలం మంగానెల్లూరు గ్రామంలోని చేతి పంపు మరమ్మతులకు గురై నిరుపయోగంగా మారింది. వేసవి కాలం కావడంతో పంచాయతీ నీరు సరఫరా నిలిచిన సమయంలో చేతిపంపు ఉంటే నిత్యావసరాలకు ఉపయోగపడుతుందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. చేతి పంపు దెబ్బతిని చాలాకాలంగా వినియోగంలో లేక పోవడంతో అత్యవసర సమయంలో ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు.

- న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

అనుచితంగా ప్రవర్తిస్తే పోక్సో కేసు

వెంకటగిరి, న్యూస్‌టుడే: బాలికలు పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే పోక్సో కేసు నమోదు చేస్తారని మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది గాంధీ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాల్లో అనేక మార్పులు వచ్చాయన్నారు. బాలికలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే సంబంధిత ప్రిన్సిపల్, పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రధానంగా చరవాణులకు దూరంగా ఉండాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవన్నారు. ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, న్యాయవాది అనుపమ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని న్యాయవాదుల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చెంగయ్య, న్యాయవాదులు

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణంలో విన్నమాల సమీపంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. న్యాయవాదులకు వృత్తిపరంగా రక్షణ కల్పించాలన్నారు. పొరుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణకు చట్టం చేసినట్లు తెలిపారు. ఏపీలో ఇదే తరహాలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పసల చెంగయ్య, న్యాయవాదులు హరినాథ్ రెడ్డి, రమణయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తుదిజాబితా విడుదల

బాలాయపల్లి, న్యూస్‌టుడే: స్థానిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ఎంపీడీవో నారాయణ విడుదల చేశారు. 24 పంచాయతీల పరిధిలో మొత్తం 210 వార్డు ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయా కేంద్రాల వద్ద వివరాల ప్రతులను అంటించారు. డక్కిలి మండలంలో 27, వెంకటగిరి మండలంలో 20 పంచాయతీలు, వార్డు ఎన్నికల కేంద్రాల జాబితాలు వెల్లడించారు.
తడ: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలో 18 గ్రామ పంచాయతీల్లో పోలింగ్ కేంద్రాల తుది జాబితాను మండల ప్రజా పరిషత్, పంచాయతీ కార్యాలయాల్లో ప్రచురించినట్లు ఎంపీడీవో శేఖర్‌నాయక్ సోమవారం తెలిపారు. మండలంలో మొత్తం 184 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు.

చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన

తడ, న్యూస్‌టుడే: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవడంతో పాటు అవసరమైనప్పుడు వాటిని వినియోగించుకోవాలని తహసీల్దారు రవికుమార్ పేర్కొన్నారు. కొండూరు ఎస్టీకాలనీలో సోమవారం నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్టీ కాలనీలో కనీస మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. పొలాలు, స్థలాలు ఏవైనా ఆక్రమణకు గురైతే ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై కొండపనాయుడు, ఏపీఎం రాజారెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ లేక కార్యాలయం వెలవెల

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి తహసీల్దార్, కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో లేక అర్జీదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తమ సమస్యలపై అర్జీలు సమర్పించేందుకు కార్యాలయానికి వచ్చిన ప్రజలకు వాటిని ఎవరికి అందజేయాలో తెలియక కొంతసేపు నిరీక్షించాల్సి వచ్చింది. సమస్యను పరిష్కరించే అధికారులు అందుబాటులో లేక పోవడంతో పలువురు అర్జీదారులు నిరాశతో తిరిగి వెళ్లిపోయారు. పీజీఆర్ఎస్ రోజున అధికారులు, సంబంధిత సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

భూములను ఆక్రమించారని ఫిర్యాదు

వాకాడు, చిట్టమూరు, న్యూస్‌టుడే: మండలంలోని పూడి రాయదొరువు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 21-1పి లో ఈగ రమణమ్మకు చెందిన 3.32 ఎకరాల అసైన్‌మెంట్ పట్టా భూములను ఓడపాలెం గ్రామానికి చెందిన వారు ఆక్రమించారని గిరిజనులు సోమవారం పీజీఆర్ఎస్‌లో తహసీల్దార్ ఇక్బాల్‌కు విన్నవించారు. భూములను ఆక్రమించి మరలా తమపై దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. ఈ మేరకు కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. రెవెన్యూ సమస్యలపై మరో మూడు అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. చిట్టమూరు మండలంలో జరిగిన పీజీఆర్ఎస్‌లో నాలుగు అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ రామయ్య తెలిపారు.

వంశీపై పీడీ యాక్టు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: వరుస నేరాలకు పాల్పడుతున్న ఆరోపణలపై మండలంలోని పేవలెప్పిరికట్ట గ్రామానికి చెందిన కంకి వంశీ(23)పై పీడీ యాక్టు నమోదు చేశారు. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం జీవో జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 2021 నుంచి 2026 వరకు ఇతనిపై 28 కేసులు నమోదైనట్లు పేర్కొంది. దీనిని ఖరారు చేస్తూ ప్రభుత్వం వంశీని 12 నెలలు పాటు నిర్బంధంలో ఉంచనున్నట్లు పేర్కొంది.

పౌరహక్కుల దినోత్సవంలో సమస్యల వెల్లువ

వాకాడు, న్యూస్‌టుడే: స్థానిక గిరిజన కాలనీలో సోమవారం పౌరహక్కుల దినోత్సవాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఇక్బాల్ కాలనీ వాసులకు పౌరహక్కులపై అవగాహన కల్పించారు. కాలనీలో ఆధార్ కార్డులు లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కొందరు తహసీల్దార్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో దేవదానం, ఆర్‌ఐ అఖిల్, వీఆర్వో నెల్సన్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

పాఠశాలలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

తడ, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం యాదుమది ఇంటిగ్రేటెడ్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి దశ నుంచే పర్యావరణాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యతను అలవరచుకోవాలని ఆసంస్థ ఫౌండర్ గీతిక అన్నారు. ప్రధానోపాధ్యాయులు సురేష్‌బాబు, ఉపాధ్యాయురాలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ ఆలయ ముఖద్వారం ప్రారంభం 6న

కలెక్టర్ వెంకటేశ్వర్‌కు ఆహ్వానపత్రిక అందిస్తున్న కోనా వెంకటేశ్వరరావు తదితరులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధి గాంచిన వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ ఆలయ ముఖద్వారం ప్రారంభోత్సవం ఈనెల 6వ తేదీన నిర్వహించనున్నట్లు ముఖద్వారం నిర్మాణ దాతలు కోనా వెంకటేశ్వరరావు, సర్వేపల్లి విజయశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏర్పేడు-పెంచలకోన జాతీయ రహదారిలోని పాలకేంద్రం సెంటర్ నుంచి పట్టణంలోకి వచ్చే మార్గంలో సొంత నిధులతో ఈ ముఖద్వార నిర్మాణం చేపట్టామన్నారు. ముఖద్వారాన్ని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రారంభిస్తారన్నారు. ఈ క్రమంలో ప్రారంభోత్సవానికి కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, నెల్లూరు జిల్లా ఎస్పీ అజితకు ఆహ్వాన పత్రికలు అందించారు.

గడ్డివామి దగ్ధం .. నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: బిరదవాడలో సోమవారం గడ్డివామిని స్థానిక మహిళ నిప్పు పెట్టినట్లు మరియమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మంటలను స్థానికులు అదుపు చేశారు.

20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం

వెంకటగిరి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం అన్నారు. సోమవారం విశ్వోదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో బహుళజాతి కంపెనీల ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకోసారి ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో 10 బహుళజాతి కంపెనీలు పాల్గొన్నాయన్నారు. ముఖాముఖీకి 110 మంది హాజరుకాగా 10 మందిని ఉద్యోగాలకు ఎంపికచేసినట్లు లేఖలు అందించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నాగరాజు, చెంచయ్య పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయినికి ఘన సన్మానం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట ఎన్ఎస్ఆర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కె.శ్రీనివాస పుష్ప దంపతులను సోమవారం స్థానికులు ఘనంగా సన్మానించారు. ఆమె ఉద్యోగ విరమణ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలు పాఠశాలల హెచ్‌ఎం లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంకటహర గణపతికి ప్రత్యేక పూజలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: కర్ణకమ్మవీధిలోని హరిహర క్షేత్రంలో సోమవారం రాత్రి సంకటహర గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంకటహర చతుర్థి సందర్భంగా గణపతికి చందనంతో ప్రత్యేకాలంకరణ చేశారు. వేద పండితులు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారికి నిర్వహించిన పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామివారికి చేసిన విశేషాలంకరణ భక్తులను ఆకట్టుకుంది. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

70వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
LIC భారతీయ జీవన బీమా నిగమ LIFE INSURANCE CORPORATION OF INDIA
ఖాతాదారులకు విశేష సేవలందిస్తూ, 70 సం॥లుగా 'మీ భవిష్యత్తుకు మా బాధ్యత' అనే నినాదంతో ముందుకు పోతున్న LIC 70 సం॥లు పూర్తి చేసుకున్న సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు
VENUGOPAAL & TEAM
DEVELOPMENT OFFICER, NAIDUPETA

ఫ్యాక్టరీ వ్యర్థాలతో పంటలకు నష్టం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట మండలం మేనకూరు ప్రత్యేక ఆర్థిక మండలి భూముల్లోని ఏఆర్‌డీ బ్యాటరీలు శుద్ధి చేసే కంపెనీ నుంచి కెమికల్ వ్యర్థాలను సమీప కాల్వలోకి వదులుతున్నారు. అవి మామిడికాల్వ, ఓజిలి మండలం మనవాలి గ్రామం చెరువులోకి చేరుతున్నాయి. కంపెనీ నుంచి నిత్యం ఈ వ్యర్థాలను వదలడంతో మామిడికాల్వ, చెరువులోని సాగునీరు కలుషితమవుతోంది. ఈ కంపెనీ సమీపంలోనే ఓజిలి మండలం మనవాలి చెరువు ఉంది. చెరువు ఆయకట్టు 200 ఎకరాల్లో పంటల సాగుకు ముప్పు కలుగుతుందని సోమవారం స్థానిక రైతులు కంపెనీ ప్రతినిధులతో వాగ్వివాదానికి దిగారు. కెమికల్స్ వ్యర్థాలు కలిసిన జలాలు చెరువు, మామిడికాల్వలోకి చేరకుండా యంత్రాలతో పనులు చేపట్టారు. ఉన్నతాధికారులు కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.


కాల్వలో పారుతున్న ఫ్యాక్టరీ వ్యర్థాలు

శ్మశానానికి రోడ్డు నిర్మించండి

ఓజిలి, న్యూస్‌టుడే: మండలంలోని గ్రద్దగుంట గ్రామ సమీపంలోని శ్మశానానికి రోడ్డు లేక పోవడంతో అవస్థలు పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామంలో ఎవరైనా మృతి చెందితే శ్మశానానికి పోవాలంటే ఇబ్బందులు పడుతూ పంట పొలాల్లో నుంచి తీసుకు పోవాల్సి వస్తుందన్నారు. శ్మశానానికి రోడ్డు నిర్మించాలని అధికారులకు అనేక సార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

క్రైం కార్నర్

హత్యకేసులో ఇద్దరి అరెస్టు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట పట్టణంలో ఈ నెల 21వ తేదీ గుర్తు తెలియని వ్యక్తిని హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం విలేఖరుల సమావేశంలో కేసు వివరాలను సీఐ మురళీకృష్ణ వెల్లడించారు. ఈ నెల 21వ తేదీన గుర్తు తెలియని వ్యక్తి మద్యం తాగి రైల్వేస్టేషన్‌లో తిరుగుతున్నాడు. సూళ్లూరుపేట పట్టణానికి చెందిన గూడూరు ధనశేఖర్(31), షేక్ అయ్యూబ్(26) ఇద్దరూ అతని వద్ద విలువైన వస్తువులు అపహరించేందుకు మోటర్ సైకిల్‌పై ఎక్కించుకుని తీసుకుపోయి రాయితో ముఖం మీద కొట్టి, బీర్ బాటిల్‌తో పొడిచి హత్య చేశారు. బురద మడుగులో మృత దేహాన్ని విసిరేసి వెళ్లారు. అతని వద్ద ఉన్నబ్యాగును కోళ్లమిట్ట వద్ద తగలపెట్టి పారిపోయారు. దీనిపై విచారించి డీఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలో నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిపై గతంలో గంజాయి, హత్యకేసులు ఉన్నట్లు తెలిపారు.

దాడి చేశారని ఫిర్యాదు

డక్కిలి, న్యూస్‌టుడే: లింగసముద్రంకాలనీలో సోమవారం రాత్రి సంతోష్ అతని భార్యను అదేకాలనీకి చెందినవారు గాయ పరిచినట్లు ఎస్సై బ్రహ్మనాయుడు తెలిపారు. అప్పు విషయమై జరిగిన గొడవలో చిట్టేటి రాజ మరికొందరు దాడి చేశారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

నలుగురు బైండోవర్

వాకాడు, న్యూస్‌టుడే: మండలంలోని ఆయా గ్రామాల్లో నలుగురు వ్యక్తులను పోలీసులు బైండోవర్ చేశారు. సోమవారం మండలంలోని బుర్లావారిపాలెం, తీపలపూడి, రావిగుంటపాలెం, వాకాడు గ్రామాల్లో బైండోవర్ చేసినట్లు ఎస్సై నిఖిల్‌బాబు తెలిపారు. రానున్న ఎన్నికల దృష్ట్యా ఇప్పటి వరకు పది మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు.

వేలము నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
డిప్యూటి రిజిస్ట్రార్ / ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ - నెల్లూరు వారి ఉత్తర్వులు మేరకు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా తిరుపతి జిల్లా, వాకాడు పట్టణమునందలి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, వాకాడు బ్రాంచి నందు ఈ క్రింద తెలుపబడిన బకాయిదారురాలు తన కుటుంబ అవసరముల నిమిత్తం అప్పు తీసుకొని ఇంతవరకు పూర్తిగా చెల్లించనందున వారిపై శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, వాకాడు బ్రాంచి వారు డిక్రీ పొందియున్నారు. సదరు డిక్రీ మొత్తములు రాబట్టుకొనుటకు గాను ఈ క్రింద చూపబడిన స్థిరాస్తులను సేల్ ఆఫీసరు, డిఆర్ / ఓయస్‌డి వారి కార్యాలయము, నెల్లూరు వారిచే ఈ క్రింద తెలుపబడిన తేదీన బహిరంగముగా ఆయా ప్రదేశములో వేలము వేయబడును. వేలం పాటకు సంబంధించిన ఇతర షరతులను బ్రాంచి మేనేజరు, వాకాడు బ్రాంచి వారి వద్ద నుండి గాని లేక సేల్ ఆఫీసర్, డి.ఆర్/ఓ.ఎస్.డి వారి కార్యాలయము, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, గాంధీబొమ్మ వద్ద, ట్రంకురోడ్డు, నెల్లూరు వారి నుండి గాని పొందవచ్చును.

వరుస సంఖ్య	తీర్పు బకాయిదారుని పేరు, చిరునామా	జప్తు పిటీషను నెంబరు	రావలసిన బాకీ మొత్తము	వేలము వేయబడు స్థిరాస్తి వివరములు		వేలము వేయబడు తేది మరియు సమయము	వేలము వేయబడు స్థలము
				సర్వే నెంబరు	విస్తీర్ణం ఎకరాలలో		
01.	శ్రీమతి గునిశెట్టి సుజాతమ్మ W/o. సుబ్బరామయ్య ఈశ్వరవాక గ్రామం, చిట్టమూరు మండలం, తిరుపతి జిల్లా.	107/ 2020-21	రూ. 20,49,242/- + వడ్డీ+ ఇతర ఖర్చులు	165	2.69	తేది. 08.09.2026 ఉ॥ 11.00 గంటలకు	గ్రామ సచివాలయం, ఈశ్వరవాక గ్రామం చిట్టమూరు మండలం, తిరుపతి జిల్లా
		2/ 2024-25	రూ. 14,88,033/- + వడ్డీ+ ఇతర ఖర్చులు	166/2	2.54	తేది. 08.09.2026 మ॥ 03.00 గంటలకు	

బ్రాంచి మేనేజర్,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, వాకాడు బ్రాంచి. సెల్: 99515 30068

టి.బాబు, సేల్ ఆఫీసరు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, నెల్లూరు. సెల్: 99515 30052

(c) eenadu